విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 08 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# బోనమెత్తిన భాగ్యనగరం

- -వాడవాడలా బోనాలతో ఊరేగింపులు..
- -అమ్మవారికి చీరెసారె సమర్పణ..
- -లాల్‌దర్వాజకు పోటెత్తిన భక్తులు
- -సింహవాహినికి ప్రముఖుల పూజలు



ప్రజా స్వేచ్ఛ.....

ఆషాఢమాసం చివరి ఆదివారం రోజు భాగ్యనగరి బోనమెత్తింది.. వాడవాడలా మహిళలు కొనసాగించిన ఆచారాలతో హైదరాబాద్ కోలాహలంగా మారింది.. బోనాలతో ఊరేగింపుగా సంప్రదాయబద్ధంగా తరలివచ్చిన భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది..ఎటుచూసినా వేపాకు తోరణాలు, డప్పుచప్పుళ్లు, అమ్మవార్ల పాటలు, భజనలతో రాజధాని నగరం హోరెత్తింది.. గల్లీ నుంచి గోల్కొండ దాకా.. బస్తీల నుంచి లాల్‌దర్వాజ దాకా.. అడుగడుగునా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

## చాంద్రాయణగుట్ట,చార్మినార్


ఆషాఢమాసం చివరి ఆదివారం రోజు భాగ్యనగరి బోనమెత్తింది.. వాడవాడలా మహిళలు కొనసాగించిన ఆచారాలతో హైదరాబాద్ కోలాహలంగా మారింది.. బోనాలతో ఊరేగింపుగా సంప్రదాయబద్ధంగా తరలివచ్చిన భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది..ఎటుచూసినా వేపాకు తోరణాలు, డప్పుచప్పుళ్లు, అమ్మవార్ల పాటలు, భజనలతో రాజధాని నగరం హోరెత్తింది.. గల్లీ నుంచి గోల్కొండ దాకా.. బస్తీల నుంచి లాల్‌దర్వాజ దాకా.. అడుగడుగునా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. పోతరాజుల విన్యాసాలు, తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపులు, విద్యుద్దీపాల అలంకరణలో ఆహ్లాదకర పోటీ కనిపించింది.

## 29 దేవాలయాల వద్ద..

నగరంలోని ప్రధానమైన 29 దేవాలయాల వద్ద బోనాల ఉత్సవాలు ఆడంబరంగా జరిగాయి. ఇవే కాకుండా వివిధ ప్రాంతాల్లో ఉన్న సుమారు 360 ఆలయాల వద్ద ప్రజలు బోనాల జాతర వైభవంగా జరుపుకొన్నారు. తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపులతో ఎటు చూసినా సందడే కనిపించింది. కొన్నిచోట్ల ఫలహారం బండ్లు సోమవారం తీస్తుండడంతో వాటిని అలంకరించడానికి ముందు నుంచే సిద్ధం చేస్తున్నారు.ఆదివారం లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారితో పాటు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి, హరిబౌలి శ్రీ అక్కన్నమాదన్న, మేకలబండ శ్రీ నల్లపోచమ్మ, ఉప్పుగూడ శ్రీ మహంకాళి, బేలా ముత్యాలమ్మ, సుల్తాన్‌షాహి శ్రీజగదాంబ, మీరాలమండి శ్రీ మహాకాళేశ్వరీ, బేలా బంగారు మైసమ్మ, అలియాబాద్ దర్బార్ మైసమ్మ అమ్మవార్లను వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు.

## లాల్‌దర్వాజలో బోనాల సందడి..

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలను భక్తులు సాంప్రదాయ పద్ధతిలో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జంటనగరాలతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. డిప్యూటీ సీఎ బట్టి విక్రమార్క అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు బలిహరణ, అనంతరం మాజీ ఎంపీ దేవేందర్‌గౌడ్




కుటుంబసభ్యుల చేతులమీదుగా మహాభిషేకం జరిగింది. తర్వాత బోనాల సమర్పణ కార్యక్రమం మొదలైందిబోనాల సందర్భంగా మహిళలు కొత్త మట్టి కుండకు పసుపు, కుంకుమ, వేప ఆకులతో అందంగా అలంకరణ చేసి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యం కుండలో పెట్టి కుండ పైన వెలిగించిన దీపంతో సాంప్రదాయ దుస్తులతో దేవాలయానికి చేరుకున్నారు. ఆలయం వద్ద బోనం సమర్పించే వారి కోసం ప్రత్యేకంగా క్యూ ఏర్పాటు చేశారు. పాస్‌లు ఉన్నవారికి, సామాన్య భక్తులకు మరో రెండు క్యూలైన్లను ఏర్పాటు చేశారు.ప్రముఖులను ఆలయ ప్రధాన మార్గంలో లోపలికి అనుమతి ఇచ్చి అమ్మవారి దర్శనం కల్పించారు. నెత్తిన బోనంతో జోగినిలు,శివసత్తులు పునకాలతో తరలివచ్చారు. వీరి ఆటపాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోతరాజుల విన్యాసాలు చూపరులను అబ్బురపర్చాయి. బోనాల జాతర సందర్భంగా నగరంలోని పలుచోట్ల అమ్మవార్లకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం ఆలయంలో శాంతి కల్యాణం నిర్వహించారు.

## ప్రజలు సుఖఃసంతోషాలతో జీవించాలి: ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కవిత కోరుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మేరు యశ్వంత్ కుమార్ కుమారుడు, లగ్గం సినిమా హీరో రాజేశ్‌ను ఎమ్మెల్సీ కవిత శాలువా కప్పి సన్మానించారు. కుటుంబ నేపథ్యంలో యువతను ఆకట్టుకునే విధంగా సినిమాను తీస్తున్నారని ప్రశంసించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..

బోనాల పండుగ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి, కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు గీతారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, హర్యానా మాజీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ మంత్రి డి.కె. అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, రాకేశ్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.సినీహీరో మంచుమనోజ్, సింగర్స్ మధుప్రియ, మంగ్లీ, దివంగత నటుడు కృష్ణంరాజు భార్య శ్యామలాదేవి, తనికెళ్లభరణి తదితర సినీ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బి. మారుతి యాదవ్, కన్వీనర్ జి.అరవింద్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు పోసాని సతీశ్ ముదిరాజ్, అమర్‌నాథ్ యాదవ్, మాజీ చైర్మన్లు కె.వెంకటేశ్, కె.విష్ణుగౌడ్, కాశీనాథ్‌గౌడ్, మాణిక్ ప్రభుగౌడ్, బంగ్లా రాజుయాదవ్, సి. వెంకటేశ్, బి.బల్వంత్ యాదవ్, ఆలయ ప్రతినిధులు ఏ. చంద్రకుమార్, ఏ. వినోద్‌కుమార్, శేషునారాయణ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతో పాటు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

## 22 దేవాలయాల ఘటాలు, తొట్టెలు ఊరేగింపుగా వచ్చి..

లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి దేవాలయంలో సోమవారం ఉదయం రంగం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉప్పుగూడ , మీరాలమండి, గౌలిపురా, లాల్‌దర్వాజలో రంగం ఉంటుందన్నారు. మధ్యాహ్నం తొట్టెల, ఘటాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ఊరేగింపు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు. అక్కన్న మాదన్న దేవాలయం వద్ద అమ్మవారి ఘటాన్ని అంబారీపై ప్రతిష్ఠించి ఊరేగింపు జరుగుతుంది. ఈ సందర్భంగా 22 దేవాలయాల ఘటాలు, తొట్టెలు ఊరేగింపుగా వచ్చి నయాపూల్ వద్ద ముచుకుందానదిలో నిమజ్జనం చేస్తారని భాగ్యనగర ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షుడు రాఘవేందర్ తెలిపారు.

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 08 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- 17 బిల్లులు ఆమోదానికి ప్రభుత్వం యోచన
- పహల్గాం దాడిపై ప్రతిపక్షాల డిమాండ్‌తో చర్చకు అంగీకారం
- వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ - -ప్రజా స్వేచ్ఛ

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 21 వరకు సమావేశాలు జరగనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తరువాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమవుతు న్నాయి. 21 రోజులపాటు జరగనున్న ఈ సమా%ఎ% ్రశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలు న్నాయి. పార్లమెంటు ఉభయ సభల్లో 8 కొత్త బిల్లులతో సహా 17 బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియో హెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్

-మిగతా 2 లో







## ఘనంగా లాల్‌దర్వాజ బోనాలు

పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం

- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు
- ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు
- పోలీసుల పటిష్ట బందోబస్తు




హైదరాబాద్ . -ప్రజా స్వేచ్ఛ

మహానగరంలో బోనాల ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఆదివారం నగరవ్యాప్తంగా ఆషాడ మాసపు బోనాలు వైభవోపేతంగా జరిగాయి. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే క్యూ కట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి మహిళలు.. భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

-మిగతా 2 లో

## రష్యాలో భారీ భూకంపం

- తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- సునామీ హెచ్చరికలు జారీ



మాస్కో: -ప్రజా స్వేచ్ఛ

రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పానికి, హవాయిలోని కొన్ని ప్రాంతాలకు పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం(పీటీడబ్ల్యూసీ).. సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత ప్రమాదమేమీ ఉండదని చెప్పింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి

-మిగతా 2 లో




## మోదీ బిగ్ బ్రదర్‌లా ఉండాలి బిగ్‌బాస్‌లా కాదు..

- వలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారు
- సమాఖ్య స్ఫూర్తికి మోదీ గండి
- హిందీ ప్రమోషన్‌కు కోట్ల నిధులు
- జర్నలిజం టాక్ షోలో కేటీఆర్ హితవు

హైదరాబాద్,

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిగ్‌బాస్‌లా కాకుండా బిగ్ బ్రదర్‌లా వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదని సూచించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆదివారం నిర్వహించిన జర్నలిజం టాక్ షోలో కేటీఆర్ మాట్లాడారు. జర్నలిస్టు మారియాతో సుమారు అర్ధగంటపాటు జరిగిన టాక్ షోలో కేటీఆర్ అనేక అంశాలను ప్రస్తావించారు.వలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. 2020-21 కొవిడ్ కాలంలో యూపీ, రాజస్థాన్‌తోటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేసి స్వస్థలాలకు పంపించారని చెప్పారు. దేశంలో ఇలా పంపించిన తొలి ముఖ్యంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు.

హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జనాభా పరంగా కావద్దని కేటీఆర్ అన్నారు. కేంద్రం

-మిగతా 2 లో



## ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం

- గత ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది.
- మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు
- మంత్రి వివేక్ వెంకటస్వామి

చెన్నూర్,

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, గనుల ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఆదివారం చెన్నూర్ మండలం కిష్టంపేటలో ఏర్పాటు చేసిన

-మిగతా 2 లో

## తెలంగాణ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు రూ. కోటి నజరానా

రాహుల్ సిప్లిగంజ్ కు నగదు పురస్కారం ప్రకటించిన ప్రభుత్వం

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం
- పాతబస్తీ కుర్రోడైన రాహుల్
- సిప్లీగంజ్ యువతకు మార్గదర్శకుడు -సీఎం రేవంత్



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు..సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని పేర్కొన్నారు.పాతబస్తీ నుంచి ఆస్కార్ వరకు..హైదరాబాద్.. పాతబస్తీ కుర్రాడైన రాహుల్ సిప్లిగంజ్.. తన సింగింగ్ టాలెంట్‌తో అంచెలంచెలుగా ఎదిగాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాటతో అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రియులను

-మిగతా 2 లో



## హిట్-అండ్-రన్ కేసుల్లో భారత్ టాప్

- బాధితులకు అందని న్యాయం
- విఐపిలు చనిపోతేనే హడావిడి

న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ

దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ప్రమాదంలో చావుబతుకుల మధ్య ఊగిసలాడుతూ రక్తపు ధారలతో రహదారులపై పడి ఉన్న బాధితులను వారి మానాన వదిలేసి తమకేమీ పట్టనట్లుగా ప్రజలు సాగిపోతున్న దృశ్యాలను మనం అనునిత్యం చూస్తూనే ఉంటాం.

-మిగతా 2 లో

## హెచ్-1బీ జారీలో కీలక మార్పులు

- జీతం, పొజిషన్ ఆధారంగా వీసా




వాషింగ్టన్ -ప్రజా స్వేచ్ఛ

అమెరికాలోని డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం హెచ్-1బీ వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులకు సిద్ధమవుతున్నది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హౌమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యూలేటరీ అఫైర్స్

-మిగతా 2 లో

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

గోషామహల్ లో ఉప ఎన్నిక వచ్చినా తనకేమీ అభ్యంతరం లేదు



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే

-మిగతా 2 లో

# రష్యాలో భారీ భూకంపం

(మొదటి తరువాయి)

కాలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచనలు జారీ చేశారు. భూకంప కేంద్రం పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్కా నగరానికి తూర్పున 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీనికి ముందు దాదాపు గంట సమయంలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్టు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) తెలిపింది. వీటిల్లో 7.4 తీవ్రతతో కూడిన భూకంపంతో సునామీ వచ్చే అవకాశం ఉన్నట్టు హెచ్చరించింది.

### తెలంగాణ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు

# రూ. కోటి నజరానా

(మొదటి తరువాయి)

అలరించాడు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే! ఆస్కార్ అవార్డు పొందిన తర్వాత రాహుల్‌కు 2023 మే 12న టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి రూ.10 లక్షల నగదు ప్రోత్సాహం అందించారు.

**గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్‌లోనూ..**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోటి రూపాయల నగదు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వం నుంచి బహుమతి ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. నేడు పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు రూ.కోటి నజరానా ప్రకటించారు. త్వరలోనే ఈ రివార్డ్ ను అందజేయనున్నారు.

### ఇచ్చిన హామీలను

# నెరవేర్చుతున్నాం

(మొదటి తరువాయి)

ఇందిరా మహిళా శక్తి సంబరాలు' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, స్వయంశక్తి మహిళా సంఘాలకు రూ.25 కోట్ల విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు.

**గత ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది.**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని చెప్పి విస్మరించిందని, మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ ఒక్కడే కోటీశ్వరుడు అయ్యాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు నిధులు వృధా చేసి కాంట్రాక్టర్లను ధనవంతులుగా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు.

**మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాదికారతకు పెద్ద పీట వేసిందని, జిల్లాలోని 246 స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసి కొత్త మార్గాన్ని చూపిస్తోందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కూడా సమర్థంగా అందిస్తుందని వివరించారు.

**నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు**

భివృద్ధి ప్రాధాన్యతలో భాగంగా మండలంలోని సోమనపెల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామని, గత 18 నెలల్లో 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్, నియోజకవర్గంలో 8,000 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, చెన్నూరులో బస్ డిపో నిర్మాణం కోసం రవాణా మంత్రికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

### హెచ్-1బీ జారీలో

# కీలక మార్పులు

(మొదటి తరువాయి)

ఫర్ రివ్యూ కార్యాలయానికి పంపింది. వాస్తవానికి ఎన్ని హెచ్-1బీ వీసాలు జారీ చేయాలనే చట్టపరమైన పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉంది. వీటిల్లో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ ఉన్న వర్గాల కోసం రిజర్వు చేశారు. ఇక ఎటువంటి పరిమితి లేని వీసాలను విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. 2026 కోసం వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడంతో ప్రాసెస్‌ను నిలిపివేసినట్టు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో 2026 సంవత్సరానికి లాటరీ విధానం ఉండకపోవచ్చు. ప్రస్తుతం పరిమితి ఆధారంగా లాటరీ విధానంలో వీసా దారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సిన కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి. ట్రంప్ తొలివిడత అధికారంలోకి వచ్చాక.. లాటరీ విధానంలో కాకుండా.. సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశారు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ విధానం అమలు చేసినట్టు తెలుస్తోంది. దీంతోపాటు తక్కువ శ్రేణి జీతాలున్న పొజిషన్లలో విదేశీయుల నియామకాలను నియంత్రిచేందుకు ఉపయోగపడింది. నాడు 'బై అమెరికన్, హైర్ అమెరికన్' అనే కార్యక్రమం కింద దీనిని నిర్వహించారు. 2021లో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీనిని పక్కన పెట్టారు. ఇక తాజాగా డీహెచ్‌ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు 1,000 వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్టు బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ చేసింది. దీని వల్ల హెచ్-1బీ ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని పేర్కొంది. వాస్తవానికి ఏ కంపెనీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకుండా లాటరీ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ, చాలా పెద్ద కంపెనీలు అధిక దరఖాస్తులు చేసి.. ఎక్కవ వీసాలను దక్కించుకొంటున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్రొగ్రెస్ అనే మేధోమథన సంస్థ ఈ లాటరీ విధానాన్ని తొలగించాలని సూచించింది. సీనియార్టీ, జీతం ఆధారంగా వీసాలు జారీ చేస్తే వాటి ఆర్థిక విలువ 88 శాతం పెరుగుతుందని వివరించింది.

# ఘనంగా లాల్‌దర్వాజ బోనాలు

(మొదటి తరువాయి)

బోనాలు తీసుకువచ్చే మహిళల కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. అలాగే నగరంలోని అమ్మవార్ల ఆలయాల్లో ఉదయం నుంచే పోతురాజుల విన్యాసాలు, డప్పుల చప్పులతో భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలతో దేవాలయాలు సందడిగా మారాయి. సాయంత్రం ఫలహార బండ్లను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**దేవాలయాల అభివృద్ధికి 1290 కోట్లు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలసి సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయన్ను ఆలయ మర్యాదలతో అర్చకులు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం దేవాలయ పునరుద్ధరణ పనులకు రూ.1290 కోట్లు కేటాయించిందన్నారు. బోనాలను వైభవోపేతంగా నిర్వహించుకునేందుకు రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. భవిష్యత్తులోనూ జరిగే బోనాల జాతరలను ఇంకా మెరుగైన రీతిలో చేపట్టడం కోసం ఈ ప్రాంత అభివృద్ధితో పాటు సింహవాహిని మహంకాళి దేవాలయ అభివృద్ధికీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతనెల 26న నగరంలో ప్రారంభమైన బోనాల నుంచి ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి సంఘటనలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖ అధికారులు నిబద్ధత, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా అధికారుల్ని డిప్యూటీ సీఎం అభినందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఒక విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నెలరోజుల బోనాల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా అనేక కళా ప్రదర్శనలు చేపట్టామనీ, ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డిప్యూటీ సీఎం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..**

మహంకాళి అమ్మవారిని హైకోర్టు జడ్జి ఎస్.నంద దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శాసనమండలి వైస్ చైర్మెన్ బండా ప్రకాష్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ కవిత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఫిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, పోలీస్ అధికారులు, భక్తులు తదితరులు ఉన్నారు.

**భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు**

చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భాగ్యలక్ష్మి అమ్మవారిని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు శక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని భాగ్యలక్ష్మి అమ్మవారిని కోరుకున్నాననీ, ప్రమాదాలు జరగకుండా అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణం, గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో మంచి వర్షాలు, పాడిపంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.

# నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

(మొదటి తరువాయి)

యాండీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంటు ముందుకు రానుంది. కాగా, ఆపరేషన్ సిందూర్ తరువాత ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ఇండియా బ్లాక్ పార్టీలు పట్టుబట్టాయి. కానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధ పడలేదు. భారత్, పాక్ కాల్పుల్లో 5 యుద్ధ విమానాలు నేలకూలాయని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, కాల్పుల విరమణ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు నిలదీయనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హెూదా పునరుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవకాశాలున్నాయి. వీటితో పాటు మహిళలపై దాడులు, నిరుద్యోగం, ధరలు పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన ఘటన వంటి అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తేందుకు సిద్ధపడ్డాయి.

**వాడివేడిగా అఖిలపక్ష సమావేశం**

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశంలోనే స్పష్టమైంది. సమావేశం అసాంతం వాడివేడిగా సాగినట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి, అనంతర పరిణామాలపై పార్లమెంటులో చర్చించాల్సిందేనని, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఉభయ సభలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్షాల సహకారం కోసం ఆదివారం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. కేంద్ర మంత్రి జెపి నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 51 రాజకీయ పార్టీలకు చెందిన 54 మంది నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రతిపక్షాలు పహల్గామ్, ఆపరేషన్ సిందూర్, డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన, బీహార్ ఓటర్ల జాబితా, మణిపూర్ అశాంతి, నిరుద్యోగం, రైతులు, దేశ, విదేశాంగ విధానం తదితర అంశాలు లేవనెత్తాయి. అయితే, సభ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. అనంతరం కాంగ్రెస్ నేతలు ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగోరు మాట్లాడుతూ పహల్గామ్, దానిపై లెఫ్టినెంట్ గవర్నర్ ఇచ్చిన ప్రకటక తీవ్రమైందన్నారు. ప్రభుత్వం దీనిపై పార్లమెంట్‌లో తన వైఖరి స్పష్టంగా తెలపాలని డిమాండ్ చేశారు. అలాగే భారత్ గౌరవాన్ని, సైన్యం ధైర్యాన్ని ప్రశ్నించే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాల్సిందేనన్నారు. దీంతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. వీటిపైనా ప్రధాని సమాధానం ఇవ్వాలన్నారు. అలాగే, రక్షణ, విదేశాంగ విధానంపై మోడీ సభలో ప్రసంగించాలన్నారు. రెండున్నరేళ్లు గడిచినా మణిపూర్‌లో అశాంతి కొనసాగుతుందని, మోడీ ఇప్పటికీ అక్కడ సందర్శించి భరోసా కల్పించడం లేదని విమర్శించారు. ఆప్ ఎంపి సంజరు సింగ్ మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం పేరుతో కాల్పుల విరమణ ప్రకటించేలా చేశానని ట్రంప్ చెబుతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. జెఎంఎం ఎంపి మహువా మాంఝీ మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి లేవనెత్తినట్లు తెలిపారు. ఒడిశాలో మహిళలపై జరుగుతున్న దారుణాలపై బిజెడి ఎంపి సస్మిత్ పాత్ర లేవనెత్తారు.

# హిట్-అండ్-రన్ కేసుల్లో భారత్ టాప్

(మొదటి తరువాయి)

ప్రమాదాలకు కారణమైన వాహన చోదకులు కూడా బాధితులను సంఘటనా స్థలంలోనే వదిలిపెట్టి పారిపోతున్నారు. దీనికి కారణాలు అనేకం. కోపోద్రిక్తులైన ప్రజలు తమను చావచితకబాదుతారేమోనన్న భయం కావచ్చు. పట్టుబడితే శిక్ష తప్పదన్న ఉద్దేశంతో దాని నుంచి తప్పించుకునే ప్రయత్నం కావచ్చు. ప్రాణాలకే విలువ ఇవ్వని అమానుషత్వం కావచ్చు. కారణమేదైనా రోడ్డు ప్రమాద క్షతగాత్రులు సకాలంలో వైద్య సాయం అందక పోవడంతో మృత్యువు ఒడిలోకి జారిపోతున్నారు. 'హిట్ అండ్ రన్'గా పరిగణించే ఈ తరహా రోడ్డు ప్రమాదాల్లో ఒక్క 2022లోనే 30,400 మంది ప్రాణాలు కోల్పోయారు.

**న్యాయ పోరాటంలో గెలిచినా**

పోలీసులు ఇలాంటి కేసులను హిట్-అండ్-రన్‌గా నమోదు చేసి దర్యాప్తు చేయకుండా చేతులు దులుపుకుంటున్నారు. అవినీతి విలయతాండవం చేస్తున్న భారతావనిలో హిట్-అండ్-రన్ కేసుల సంఖ్యను తగ్గించడం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇలాంటి ఘటనలలో సంభవిస్తున్న మరణాలు వ్యవస్థలో కనిపించని జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తున్నాయి. కేవలం ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంతోనే తమ పని ముగిసిపోయిందని పోలీసులు భావిస్తుంటారు. ఇక్కడ ఓ ఉదంతాన్ని పరిశీలిద్దాం. జాతీయ స్థాయిలో ఈతగాడిగా శిక్షణ పొందుతున్న 16 సంవత్సరాల అక్షరు కుమార్ 2009 మే ఐదవ తేదీన ఓ బరాత్ వేడుకలో నృత్యం చేస్తున్నాడు. ఇంతలోనే అక్కడ విషాదం అలముకుంది. అక్షరుతో పాటు మరో వ్యక్తిని కూడా ఓ ట్రక్కు ఢకొట్టి వెళ్లిపోయింది. అతను చనిపోయాడు. డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు షరా మామూలుగా హిట్-అండ్-రన్ కేసు నమోదు చేశారు కానీ దర్యాప్తు చేపట్టలేదు. తన కుమారుడిని ట్రక్కుతో ఢకొట్టి అతని మరణానికి కారకుడైన వ్యక్తిని కనిపెట్టడానికి అక్షరు తండ్రి ఒంటరి పోరాటం చేశారు. ఈ పోరాటంలో ఆయన విజయం సాధించారు కానీ వ్యవస్థ ఆయనను ఓడించింది. బెయిల్‌పై బయటికి వచ్చిన డ్రైవర్ అతిగా మద్యం సేవించి ఆస్పత్రిలో చనిపోయాడు. దీంతో పోలీసులు 2012లో కేసును మూసేశారు.

**ప్రముఖులు చనిపోతే మాత్రం**

సామాన్యుల ప్రాణాలు పోతున్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించే పోలీసులు ప్రముఖులు ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణిస్తే మాత్రం లోతుగా విచారణ జరిపి కేసును ఛేదిస్తుంటారు. ఉదాహరణకు వారం రోజుల క్రితం 14వ తేదీన లెజెండరీ అథ్లెట్ ఫౌజా సింగ్ తన స్వగ్రామంలో రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురై చనిపోయారు. 114 సంవత్సరాల మారథారన్ మరణంపై మీడియాలో కథనాలు రావడంతో పోలీసులు విచారణ చేపట్టి వాహన డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు.

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

(మొదటి తరువాయి)

పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. బోనాల పండగ సందర్భంగా నగరంలోని సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాజాసింగ్, అనంతరం మీడియాతో మాట్లాడారు. గోషామహల్ లో ఉప ఎన్నిక వచ్చినా తనకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. ఎవరు పోటీ చేసినా తానేమీ బాధపడనని స్పష్టం చేశారు.

### మోదీ బిగ్ బ్రదర్‌లా ఉండాలి

# బిగ్‌బాస్‌లా కాదు..

(మొదటి తరువాయి)

ఆదేశాల మేరకు నాడు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించాయని.. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు జనాభా పరంగా బాగా ఉన్నాయన్నారు. జనాభా పరంగా పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాల అజమాయిషి పెరుగుతుందని తెలిపారు. ఇది భారతదేశానికి ఎంతో ప్రమాదకరమని.. దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశాన్ని మొత్తం హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సమాఖ్య స్ఫూర్తికి మోదీ గండి**

' బీజేపీకి లాభం ఉంటేనే ఏదైనా పనిచేస్తుంది. పార్టీపరంగా తనకు ఏమి లాభం లేదని ఏమీ చేయదు. కశ్మీర్‌ను రెండు రాష్ట్రాలుగా ఎవరైనా మార్చాలని అడిగారా? ఎందుకు మార్చారు. రాజకీయ ప్రయోజనం కోసం కాదా? మోదీ సర్కారు భారత దేశ సమాఖ్య స్ఫూర్తికి గండికొడుతున్నారు. ప్రధాని మోదీ బిగ్ బ్రదర్‌గా ఉండాలి. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు. 2014-23 వరకు మోదీకి పూర్తిగా ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. అంశాలవారీగా మద్దతు ఇచ్చాము. సమాఖ్య దేశంలో రాష్ట్రాలు, దేశం కలిసి వెళ్లాలన్నదే తమ అభిమతం. ఎంఎస్ఎంఈ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ మంచి వనరులు ఉన్నాయి.' కేటీఆర్ తెలిపారు.

**హిందీ ప్రమోషన్‌కు కోట్ల నిధులు**

' హిందీని బలవంతంగా దక్షిణాదిపై ఎందుకు రద్దుతున్నారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో హిందీ భాష అందరూ నేర్చుకోవాల్సిందేనని చెప్పడం తగదు. హిందీ ప్రమోషన్ కోసం కేంద్రం రూ. కోట్లు కేటాయిస్తున్నది. తెలుగు కోసం ఎందుకు నిధులు ఇస్తలేరు? దేశంలో 22 అధికార భాషలు ఉన్నాయి. సంస్కృతి, స్థానిక ఉనికికి ప్రతీకలుగా భాషలు ఉంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాజ్‌ఠాక్రే కూడా మరాఠీని బలవంతంగా రుద్దవద్దు. తెలుగు, తమిళనాడు.. ఎక్కడా బలవంతంగా రద్దుతున్నారు? దేశానికి రాజ్య భాష ఎందుకు? స్వాతంత్ర్యం ఇచ్చి ఇన్నేండ్లయింది. ఇప్పటికీ అందరూ బాగానే ఉన్నారు. ఇప్పుడు కొత్త హిందీ అనేది అందరిపై ఎందుకు బలవంతంగా రుద్దాలి?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఆపరేషన్ సిందూర్‌లో ఆర్మీకి సహకరించిన బాలుడు..

## అతడి చదువుకు సహకారం

**చండీగఢ్ -ప్రజా స్వేచ్ఛ**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పదేళ్ల బాలుడు ఆర్మీకి సహకరించాడు. పాకిస్థాన్ సైనికుల కాల్పులకు ధీటుగా సమాధానం ఇచ్చిన ఆర్మీ జవాన్లకు ఆహారం, తాగు నీరు వంటివి అందించాడు. ఆ బాలుడి ధైర్యసాహసాలను ఆర్మీ ప్రశంసించింది. అతడి చదువుకు సహకరించేందుకు ముందుకు వచ్చింది. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు.కాగా, దీనికి ప్రతీకారంగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సైనిక చర్యను భారత్ చేపట్టింది. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ సందర్భంగా పంజాబ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో పాక్



సైన్యం కాల్పులకు పాల్పడింది. దీంతో భారత ఆర్మీ ధీటుగా తిప్పికొట్టింది. సరిహద్దు గ్రామమైన తారావాలికి చెందిన పదేళ్ల ష్వాన్ సింగ్ ఈ సందర్భంగా భారత సైనికులకు సహరించాడు. పాక్ సైన్యంపై కాల్పుల్లో బిజీగా ఉన్న జవాన్లకు ఆహారం, తాగునీరు, టీ, పాలు, లస్సీ, ఐస్ వంటివి ఒంటరిగా అందించాడు. పెద్దవాడైన తర్వాత తాను కూడా సైన్యంలో చేరుతానని ఆ బాలుడు నాడు మీడియాతో అన్నాడు.మరోవైపు 4వ తరగతి చదువుతున్న ష్వాన్ సింగ్ సేవలను భారత ఆర్మీ ప్రశంసించింది. అతడ్ని హీరోగా అభివర్ణించింది. ఆ బాలుడి ధైర్యం, ఉత్సాహాన్ని గోల్డెన్ యారో డివిజన్ కొనియాడింది. అతడి చదువుకు సహకరిస్తామని ప్రకటించింది. శనివారం ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో వెస్ట్రన్ కమాండ్ జనరల్ ఆఫీసర్, కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ ఆ బాలుడిని సత్కరించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం


**-కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు పలు అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చలకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, సభ సజావుగు జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ తామ విశాల హృదయంతో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రూల్స్, సంప్రదాయం మేరకు పని చేస్తామని. వీటిని చాలా విలువైనవిగా భావిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

## వియత్నాంలో బోటు బోల్తా.. 37మంది పర్యాటకులు మృతి



**హనోయి : - -ప్రజా స్వేచ్ఛ**

వియత్నాంలో ఘోర ప్రమాదం జరిగింది. పర్యాటకుల బోటు బోల్తా పడటంతో 37 మంది మరణించినట్లు స్థానిక మీడియా ఆదివారం వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం .. శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. ఉత్తర వియత్నాంలోని క్వాంగ్ నిన్హ్ ప్రావిన్స్‌లోని హాలాంగ్ బే వెళుతుండగా అకస్మాత్తుగా ఉరుములతో భారీ వర్షం కురిసింది. దీంతో బోటు బోల్తాపడినట్లు వియత్నాం మీడియా తెలిపింది. ఆ సమయంలో బోటులో 48 పర్యాటకులతో పాటు ఐదుగురు సిబ్బంది ఉన్నారు. 47మందిలో పది మందిని రక్షించగా, 37 మంది మరణించినట్లు తెలిపింది. మృతుల్లో 20 మందికి పైగా చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. నలుగురు బాధితులను గుర్తించాల్సి వుందని తెలిపింది. ప్రయాణికుల్లో అధిక భాగం హనోయి నుండి వచ్చినట్లు సమాచారం. జులై 20 (ఆదివారం) తెల్లవారుజామున విన్హ్‌జాన్హ్ 58 పర్యాటక బోటును ఒడ్డుకు తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ ప్రమాదంపై వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ అత్యవసర ప్రకటన జారీ చేశారు. రక్షణ శాఖ, ప్రజా భద్రతా శాఖ మరియు ఇతర సంబంధిత మంత్రిత్వ శాఖలు, ఏజన్సీలు, స్థానిక అధికారుల సమన్వయంతో సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బంది సహా వనరులను వినియోగించాలని కోరారు.

## మలేరియా నివారణకు ఐసిఎంఆర్ కొత్త వ్యాక్సిన్




**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

మలేరియా నివారణకు కొత్త వ్యాక్సిన్ రూపొందించినట్లు భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్) తెలిపింది. భువనేశ్వర్‌లోని ఐసిఎంఆర్ ప్రాంతీయ వైద్య పరిశోధన కేంద్రం, జాతీయ మలేరియా పరిశోధన సంస్థ, జాతీయ రోగనిరోధక శాస్త్రాల సంస్థ భాగస్వామ్యంతో ఈ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొంది. అడ్‌ఫాల్సీవాక్స్ అనేది మలేరియాను కలిగించే ప్లాస్మోడియం పరాన్నజీవి రక్తంలో ఉన్న రెండు క్లిష్టమైన దశలను లక్ష్యంగా చేసుకోవడానికి రూపొందించిన మొట్టమొదటి చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్ అని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాక్సిన్ మానవులను మలేరియా సంక్రమణ నుంచి రక్షించడమే కాకుండా.. వ్యాధి వ్యాప్తిని తగ్గిస్తున్నట్లు గుర్తించామని తెలిపింది. ప్రీక్లినికల్ దశలో మంచి ఫలితాలొచ్చాయని, ఇప్పటికే ఉన్న సింగిల్-స్టేజ్ వ్యాక్సిన్‌ల కంటే అడ్‌ఫాల్సీవాక్స్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని ఐసిఎంఆర్ పేర్కొంది.


## ఇరాన్‌లో భూకంపం.. తజికిస్థాన్‌లోనూ ప్రకంపణలు



**టెహ్రాన్-. -ప్రజా స్వేచ్ఛ**

ఇరాన్‌లో మరోసారి భూమి కంపించింది. ఆదివారం తెల్లవారుజామున ఉత్తర ఇరాన్‌లో భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.2గా నమోదయింది. భూమి అంతర్భాగంలో 4 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని యూరోపియన్ మెడిటేరనియన్ సీస్మోలాజికల్ తెలిపింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివారాలు ఇంకా తెలియరాలేదని అధకారులు తెలిపారు.మరోవైపు తజికిస్తాన్‌లో కూడా భూకంపం వచ్చింది. తెల్లవారుజామున 1 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 160 కిలోమీటర్ల లోతులో ఉంది.భారత్‌లోని అస్సాంలోనూ భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. అర్ధరాత్రి 12.56 గంటల సమయంలో నాగావ్ జిల్లాలో2.9 తీవ్రతతో భూకంపం వచ్చింది. భూకంప కేంద్రం 40 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ తెలిపింది.కాగా, గత నెల 21న ఇరాన్‌లో భూ ప్రకంపణలు వచ్చిన విషయం తెలిసిందే. సెమ్నాన్‌లో 5.2 తీవ్రతతో భూమి కంపించింది. 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.

## అసెంబ్లీలో మహారాష్ట్ర మంత్రి పేకాట



**ముంబై, -ప్రజా స్వేచ్ఛ**

ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా, తనకేమీ సంబంధం లేనట్టు ఎన్సీపీ (అజిత్ వర్గం)కి చెందిన మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి మాణిక్‌రావు అసెంబ్లీ హాల్‌లో తన ఫోన్‌లో పేకాట ఆడుకుంటున్న దృశ్యం తీవ్ర విమర్శలకు దారితీసింది. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్) కూటమిపై విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. మంత్రి రాజీనామా చేయాలని డింమాండ్ చేచశారు.ఎన్సీపీ (శరద్ పవార్) నేత రోహిత్ పవార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రోజు 8 మంది రైతులు ఉసురుతీసుకుంటున్నారని, లెక్కలేనన్ని సమస్యలతో రైతులు బాధపడుతున్నారని, అయినా ఇవేమీ పట్టకుండా మంత్రి రమ్మీ ఆడటంలో బిజీగా మారిపోయారని విమర్శించారు. 'ఈ తప్పుదారి పట్టిన మంత్రులు రైతుల సమస్యలను ఎప్పుడైనా వింటారా? అప్పుడప్పుడూ పేద రైతుల కష్టాలు తెలుసుకోవడానికి పంట పొలాల్లోకి రండి మహారాజా' అని రోహత్ పవార్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## అమెరికాకు పెరిగిన చైనా అయస్కాంత ఎగుమతులు



**బీజింగ్ -ప్రజా స్వేచ్ఛ**

అమెరికాకు చైనాలో ఉత్పత్తి అయ్యే అరుదైన భూఅయస్కాంత ఖనిజాల ఎగుమతులు పెరిగాయి. మేతో పోలిస్తే జూన్‌లో ఈ పెరుగుదల ఏడు రెట్ల కంటే అధికంగా నమోదైందని చైనా కస్టమ్స్ గణాంకాలు చెప్తున్నాయి. గతేడాది అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత డోనాల్డ్ ట్రంప్.. చైనాను టార్గెట్ చేసుకుంటూ అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది చైనాపై భారీ సుంకాలు విధించారు. అటు చైనా కూడా అమెరికాపై పరస్పర సుంకాలకు దిగింది. అంతేకాదు.. చైనా నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ఇలాంటి కీలక అయస్కాంత ఖనిజాలను కూడా తన 'ఎగుమతుల ఆంక్షల జాబితా'లో పెట్టింది. దీంతో అమెరికాలో ఈ కీలక ఖనిజాల కొరత ఏర్పడి అక్కడి వాహన పరిశ్రమ పైనా ప్రభావం చూపింది. చైనా నుంచి ఏప్రిల్, మేలలో తగ్గిన ఈ ఖనిజాల ఎగుమతులు.. జూన్‌లో పెరుగుదలను నమోదు చేయటం గమనార్హం.

**అతిపెద్ద ఉత్పత్తిదారుగా చైనా**

ఈ కీలక అయస్కాంత ఖనిజాలను ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ఉపయోగిస్తారు. ప్రపంచంలో భూఅయస్కాంతాల ఎగుమతిలో చైనా అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్నది. ప్రపంచ సరఫరాలో 90 శాతానికి పైగా ఈ దేశం నుంచే జరుగుతుంది. చైనా నుంచి యూఎస్‌కు ఈ అరుదైన ఖనిజాల ఉత్పత్తులు జూన్‌లో 353 మెట్రిక్ టన్ను(ఎంటీ) లకు పెరిగాయి. ఇది మేలో 46 ఎంటీలు మాత్రమే కావటం గమనార్హం. మేతో పోలిస్తే జూన్‌లో ఈ ఎగుమతులు 660 శాతం పెరుగుదలను నమోదు చేశాయని చైనాకు కస్టమ్స్ గణాంకాలు చెప్తున్నాయి. తమపై అమెరికా టారిఫ్ యుద్ధం జరుపుతుండటంతో ఏప్రిల్‌లో చైనా ప్రతీకార చర్యలకు దిగింది.

## వరదల ధాటికి పాక్‌లో మృత్యు ఘోష



**న్యూఢిల్లీ - -ప్రజా స్వేచ్ఛ**

పాకిస్థాన్‌లో కుండపోత వర్షాలకు వరదలు పోటెత్తాయి. భారీ వదరల ధాటికి ఆదేశంలోని పలు రాష్ట్రాలు అతలాకుతలమైయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖ్వా, పంజాబ్, సింధ్, ఇస్లామాబాద్‌లోని వరద ప్రభావిత జిల్లాలను హై అలర్ట్‌లో ఉంచారు. అంతేకాకుండా భారీ వర్షాలకు ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లింది. ఆ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం, వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు సుమారు 202 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో దాదాపు సగం మంది పిల్లలు ఉన్నారని తెలుస్తోంది.మృతుల్లో కనీసం 118 మంది ఇళ్ళు కూలిపోవడంలో మరణించారు. అలాగే 30 మంది ఆకస్మిక వరదల్లో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు పిడుగుపాటు, విద్యుత్ షాక్, కొండచరియలు విరిగిపడటం వల్ల చనిపోయారు. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించాయి. ఇక్కడ 123 మంది మృతిచెందారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలో 40 మంది, సింధ్‌లో 21 మంది, బలూచిస్థాన్‌లో 16 మంది, ఇస్లామాబాద్, ఆజాద్ జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు మరణించారని ఆదేశ మీడియా సంస్థ జియో న్యూస్ పేర్కొంది.

## సంపాదకీయం

# రిటైర్మెంట్ కథనాల వెనక రాజకీయ పాచిక

అన్నివేళలా అందరి చూపు తమ మీద ఉండేట్టు చూసుకోవటం, అదే సమయంలో తమ అసలైన వ్యూహాలను మరుగుపరిచి అప్రధానమైన చర్చలు ముందుకు తోయటం సంఘపరివార్‌కు వెన్నతో పెట్టిన విద్య. అవసరమైన ప్రచారం చేసుకోవటంతో పాటు వ్యతిరేక ప్రచారం లేకుండా చూసుకోవడానికిది పనికి వస్తుంది. సెప్టెంబరు 17తో నరేంద్ర మోడీకి 75 ఏళ్లు నిండుతాయి గనుక ప్రధాని బాధ్యతల నుంచి తప్పిస్తారనే ఒక కథనం ముందుకు రావడానికి అదే కారణం. మీడియా కట్టుకథలని ఆరోపించడానికి వీలు లేకుండా స్వయంగా ఆర్.ఎస్.ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఈ చర్చ తీసుకొచ్చారు. దీనిపైన కావాలని మాట్లాడే వారు కొందరైతే, నిజంగానే ఏదో జరగబోతుంది అని స్పందించేవారు మరికొందరు. వాస్తవానికి ఈ చర్చ కొత్తదేమీ కాదు. ఇంకా చెప్పాలంటే మోడీకి సంబంధించింది మాత్రమే కూడా కాదు. ఆయన కన్నా వారం రోజుల ముందే సెప్టెంబర్ 11వ తేదీకే మోహన్ భగవత్‌కు 75 వస్తాయి. నరేంద్ర మోడీని దించి వేయడం జరుగుతుందనుకుంటే అప్పుడు ముందు ఆయన దిగిపోవాల్సి ఉంటుంది. మరి ఆ ఊసే ఎక్కడా వినిపించడం లేదు. 2004 ఎన్నికల ముందు అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్.ఎస్.ఎస్ అధినేతగా ఉన్న కె.ఎస్.సుదర్శన్, ఎల్.కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్ళందరూ ఆయన దిగిపోవాలని చెబుతుండేవారు. చివరకు వాజ్‌పేయి భరించలేక "నేను బాగా పని చేసే స్థితిలోనే ఉన్నాను. పదవీ విరమణ ప్రసక్తి లేదని" కుండ బద్దలు కొట్టారు. 2004లో ఓటమి తర్వాత అద్వానీ పాకిస్తాన్‌లో జిన్నాకు కితాబునిచ్చాడని పక్కన పెట్టడం, మళ్లీ తప్పనిసరై 2009లో ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం చూశాం. మరో ఐదేళ్ల తర్వాత 2013-2014లో అభ్యర్థిగా ప్రకటించటం ఎంత ఆర్భాటంగా జరిగిందో దేశమంతా చూసింది. రామ రథయాత్ర ద్వారా బిజెపి బలం అమాంతంగా పెరగడానికి, మొదటిసారి కేంద్రంలో అధికారంలోకి రావడానికి బీజం వేసిన అద్వానీని ఒక ఓటమితో పక్కన పెట్టడం ఆర్.ఎస్.ఎస్ కు తెలియకుండా మోడీ ఒక్కరే చేసే విషయం కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీకి అంబానీల నుంచి అమెరికాలో మాడిసన్ స్క్వేర్ వరకు బ్రహ్మరథం పట్టడం వెనుక చాలా శక్తులు పనిచేశాయి. మత రాజకీయ సంస్థలు, కార్పొరేట్ సామ్రాజ్యాలదే అందులో కీలక పాత్ర. వారి అంచనాలకు, వ్యూహాలకు తగినట్టే మోడీ పదేళ్ల పాలనలో అత్యధిక వరాలు కట్టబెట్టారు. హిందుత్వ శక్తుల ప్రాబల్యాన్ని కొత్త ఎత్తులకు తీసుకుపోయారు. బడా మీడియా వత్తాసుతో ఎప్పటికప్పుడు సరికొత్త చిట్కాలు, మాయోపాయాలు ప్రయోగిస్తూ ప్రాంతీయ పార్టీలను గుప్పిట్లో పెట్టుకుని కపట రాజకీయాలు సాగించగలిగారు. ఇలాంటి నమ్మకమైన నాయకుడ్ని ఆర్.ఎస్.ఎస్ కానీ కార్పొరేట్ వర్గాలు కానీ అంత తేలిగ్గా వదులుకుంటాయా?

### ఎందుకీ నాటకం?

కొందరిని అంత కాలం, అందర్నీ కొంత కాలం మాయ చేయవచ్చు గాని అందర్నీ ఎల్లకాలం ఎవరూ మోసగించలేరనేది సామెత. ఈ పదకొండేళ్ల పాలనలోనూ మోడీ 'మన్ కీ బాత్' ఏంటో సామాన్యులకు కూడా స్పష్టంగా తెలిసిపోయింది. జాతీయ సమైక్యత, మత సామరస్యం, దేశ సార్వభౌమత్వం కాపాడుకోవాలన్న మెలకువ పెరిగింది. లౌకిక ప్రతిపక్షాలు కూడా కొంతవరకు కళ్ళు తెరవగలిగాయి. 2024 మే ఎన్నికల నాటికి ఆయన ప్రభావం మసకబారిన విషయం స్పష్టమవడంతో విపరీతంగా డబ్బు కుమ్మరించి, అహోరాత్రులు ప్రచారం సాగించి పట్టు నిలబెట్టుకోవాలని పాకులాడారు. బిజెపి అధ్యక్షుడిగా ఉన్న జె.పి.నడ్డా ఆ ఊపులోనే తమ పార్టీ ఇక ఎంత మాత్రం ఆర్.ఎస్.ఎస్ అదుపులో లేదని, స్వతంత్రంగా గెలవగలమనీ ఘనంగా చెప్పారు. అయినా దానిపై మోహన్ భగవత్ లాంటివారు పెద్దగా స్పందించింది లేదు. వెనక్కు తిరిగి చూస్తే ఇదంతా ఒక వ్యూహం అని స్పష్టం అవుతుంది. నిజంగా బిజెపి స్వతంత్రమైంది అని అనుకున్న వారు ఓటేస్తే మూడోసారి అధికారం దక్కుతుంది అనే పాచిక మాత్రమే అది. ఎన్నికల ప్రక్రియ పైనా ఎన్నో అనుమానాలు తలెత్తాయి. ఇలాంటి ఎన్ని ఎత్తులు వేసినా దేశ ప్రజలు మోడీకి మూడోసారి మెజారిటీ ఇవ్వడానికి తిరస్కరించారు. కానీ బీహార్‌లో నితీశ్ కుమార్, ఏపీలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి వారి వత్తాసుతో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. మళ్లీ పుంజుకోవడానికి విద్వేష రాజకీయాలను రగిలించే ప్రయత్నాలు పెంచారు. రెండు మాసాల కిందట పహల్గాం ఉగ్రవాద ఘాతుకం తర్వాత సాగిన పరిణామాలు, ఆపరేషన్ సిందూర్ అస్తవ్యస్త పర్యవసానాలు బి.జె.పి-ఎన్.డి.ఎ ప్రభుత్వాన్ని పూర్తిగా ఇరకాటంలో పెట్టాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విపరీత పోకడలకు తల వంచటం, ఇజ్రాయిల్ మారణకాండపై మౌన ముద్ర దాల్చడం భారతదేశ ప్రతిష్టను భంగపరిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో మరొకసారి అధికారంలోకి రావడం అటుంచి ఉన్నదాన్ని కాపాడుకోవడం, ఎన్నికలు జరిగే కీలక రాష్ట్రాల్లో గెలవడం కూడా పెనుసవాలుగా మారాయి. ఈ సంకట పరిస్థితి నుంచి కాపాడుకోవడానికి విసిరిన ఓ అస్త్రమే 75 ఏళ్ల రిటైర్మెంట్ ప్రహసనమా?


### ముందే మొదలైంది


2024 మే ఎన్నికలకు ముందే మహారాష్ట్రలో ఇది మొదలైంది. 2025 సెప్టెంబర్ 16 నరేంద్ర మోడీ అధికారంలో కొనసాగే చివరి రోజు అని ఒక పోస్ట్ వైరల్‌గా నడిచింది. ఆ మాట చెప్పినవారు శివసేన ఎంపీ సంజరు రౌత్. 75 ఏళ్ల వయసు దాటితే సీనియర్లు కీలక పదవుల్లో నుంచి తప్పుకొని మార్గదర్శక మండల్‌లో ఉండి సలహాలు ఇవ్వాలనీ ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షాలు అప్పట్లో ప్రతిపాదించారు. మరి ఆయనకూ అదే వయసు వస్తుంది. మూడు మాసాల కిందట నరేంద్ర మోడీ మొదటి సారిగా ప్రధాని హెూదాలో నాగపూర్ లోని ఆర్.ఎస్.ఎస్ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించటం ఈ గండం నుంచి తప్పించుకోవడానికని కూడా శివసేన సంజరు రౌత్ వంటి వారు ఆరోపించారు. అంటే నిజంగానే వారి ఉభయల మధ్య ఏదో వివాదం నడుస్తుంది అన్న భ్రమ కొనసాగించడానికి వేసిన ఎత్తుగడ అన్న మాట. కానీ మరోవైపున మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాత్రం మోడీ 2029 తర్వాత కూడా తమకు నాయకత్వం అందిస్తారని గొప్పగా ప్రకటించారు. తండ్రి బతికుండగానే ఆయన వారసత్వం గురించి చర్చించడం సంస్కారం కాదని కూడా ముఖ్యమంత్రి చెప్పడం గమనించదగ్గది. ఆపరేషన్ సిందూర్ లాంటి పరిణామాలు ఆ తర్వాత జరిగినవే కనుక మళ్లీ సరికొత్త నష్ట నివారణ చర్యలు అవసరమని సంఘ పరివార్ భావించింది. మోహన్ భగవత్ పరోక్ష వ్యాఖ్యలు తత్ఫలితమే.

తీరా

# తేనెతుట్టె కదిలించొద్దు

రెండు తెలుగు రాష్ట్రాల నడుమ నదీ జలాల వివాదాలపై కేంద్రం నిపుణుల కమిటీ ఏర్పాటు సమస్యను జఠిలం చేసేదిగా ఉంది. తక్షణం ముందుకొచ్చిన పోలవరం- బనకచర్లను వదిలేసి అన్ని వివాదాలపైనా ముగ్గులోకి లాగడం వెనుక కేంద్ర ప్రభుత్వ దుర్బుద్ధి స్పష్టంగా కనిపిస్తుంది. కేంద్రం సహాయంతో బనకచర్లను నిర్మించి తీరతామని టిడిపి కూటమి ప్రభుత్వం కొన్ని నెలలుగా ప్రచారం చేస్తోంది. అటు తెలంగాణ ప్రభుత్వం నుంచి తీవ్ర వ్యతిరేకతలొస్తున్నాయి. ఒక సమయంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని పరిష్కరించుకుంటామని ఒకరికొకరు మీడియాముఖంగా ప్రతిపాదనలు పంపుకున్నారు. ఏమైందోఏమో కేంద్రం జోక్యాన్ని ఎపి కోరింది. కేంద్రానికి తెలంగాణ తన అభ్యంతరాలను రాతపూర్వకంగా ఇచ్చింది. ఎప్పుడు దూరదామా అని కాచుక్కూర్చున్న కేంద్రానికి అవకాశం దొరికింది. బుధవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల సిఎంలు సమావేశమై కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాల పరిష్కారానికి నిపుణుల కమిటీకి ఓకే చెప్పుకున్నారు. నీటి లెక్కలు తీయడానికి యంత్రాలు, అమరావతికి కృష్ణా నదీ జలాల యాజమాన్య బోర్డు తరలింపు వంటివి ఉన్నప్పటికీ ఆగమేఘాల మీద సోమవారమే కమిటీ ఏర్పాటవుతుందని స్పష్టీకరించారు. దీనిలో కేంద్రానికి చెందిన ఐఎఎస్‌లు, నిపుణులూ ఉంటారు. దీనర్థం ఇద్దరి జుట్లూ కేంద్రం చేతికి చిక్కినట్లు కాదా? రాజకీయ ప్రయోజనాలు లేకుండానే కేంద్రం ఈ పని చేసిందని నమ్మగలమా?





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అసలు బుధవారం జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశానికి ఎంత వరకు చట్టబద్ధత ఉందో అర్థం కాదు. నదీజలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు సభ్యులుగా అపెక్స్ కౌన్సిల్ వేయాలని విభజన చట్టంలో ఉంది. ఈ పదకొండేళ్లల్లో రెండంటే రెండు తడవలు అపెక్స్ కౌన్సిల్ భేటీ అయింది. ఇప్పుడు జరిగింది అపెక్స్ మీటింగే కాదని కేంద్రం స్పష్టం చేసింది. అంటే దీనిలో తీసుకున్న నిర్ణయాలకు కేంద్రం, రెండు రాష్ట్రాలు బద్ధులు కావాల్సిన అవసరం లేదనే ధ్వని కేంద్ర ప్రకటనలో స్ఫురిస్తోంది. కాగా నిపుణుల కమిటీ నివేదిక మేరకు నడుచుకోడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. సమావేశంపై ఇటు ఎపి సిఎం చంద్రబాబు, అటు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి వెలుపలికొచ్చి మబ్బులో పెట్టి మాట్లాడారని సులభంగానే అర్థం చేసుకోవచ్చు. సమావేశం జరిగినంతసేపూ మీడియాలో బనకచర్లపైనే చర్చ అని గంటలకు గంటలు చర్చావేదికలు, లైవ్‌లు నడిచాయి. అసలు ఆ ఎజెండానే లేదని ఇద్దరు సిఎంలు, కేంద్ర మంత్రి పాటిల్ వెల్లడించారు. అక్కడికి లోపలేదో తమ తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇద్దరు సిఎంలు, అధికారులు పట్టుబట్టినట్లు లీకులిచ్చారు.

నదీ జలాల విషయంలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న దానికంటే భిన్నంగా జరిగినట్లయితే అది ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు తీవ్రనష్టం కలిగిస్తుంది. నిపుణుల కమిటీ పేరుతో కొత్త వివాదాలకు ఆస్కారం ఇవ్వరాదు. అంతర్రాష్ట్ర నదీ జలాల సమస్యలు ముందుకొచ్చినప్పుడు అఖిలపక్ష సమావేశం నిర్వహించి పరిస్థితులను వివరించి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు అందరూ ఏకతాటి పైకి రావాలి. అదే ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం అవుతుంది. ఆల్మట్టి సహా గతంలో పలు అంశాల్లో ఆల్‌పార్టీ భేటీలు జరిగాయి. ఆ ఆనవాయితీ గంగలో కలిసింది. ప్రభుత్వాలు ఏమనుకుంటే అదే. ఈ వైఖరి ప్రజలకు తీరని అన్యాయం చేస్తుంది, ప్రజాస్వామ్య విలువలకు హాని కలిగిస్తుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్న బిజెపి రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా తొండాట ఆడుతోంది. దీన్ని రెండు తెలుగు రాష్ట్రాలూ గమనించాలి. ఎపి ప్రభుత్వం తక్షణం అఖిలపక్షం వేసి నిపుణుల కమిటీ విధి విధానాలపై అందరి

# యూ-సీటింగ్

ఎవరో ఒకరు ఎపుడో అపుడు.. నడవరా ముందుగా అటో ఇటో ఎటో వైపు మొదటి వాడు ఎప్పుడూ ఒక్కడే మరీ.. మొదటి అడుగు ఎప్పుడూ ఒంటరే మరీ.. వెనుకవచ్చు వాళ్లతో బాట అయినది' అంటాడో కవి. ఇలాంటి అడుగులు వేయడంలో, సామాజిక స్పృహతో కొత్త సంస్కరణలు తీసుకోవడంలో కేరళ రాష్ట్రం ఎప్పుడూ ఓ అడుగు ముందే ఉంటుంది. అలాంటి మరో వినూత్న ప్రయోగంగా పాఠశాలల్లో యూ-సీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. బెంచీలు 'ఖ' ఆకారంలో వేసి విద్యార్థులను కూర్చోబెట్టడమే యూ-సీటింగ్ విధానం. తరగతి గదిలో పిల్లలందరూ సమానమే అనే భావన కల్పించేం దుకు కేరళలోని వామపక్ష ప్రభుత్వం ఈ మధ్యనే ఈ ప్రయోగాన్ని ప్రారంభించింది.



ఇటీవల మలయాళంలో విడుదలైన 'స్థానార్థి శ్రీకుట్టన్' అనే చిత్రంలో యూ-ఆకారపు సీటింగ్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ చిత్రం విడుదలైన తర్వాత దాని స్ఫూర్తితో కేరళలోని కొన్ని పాఠశాలల్లో ఈ కొత్త సీటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వచ్చింది. అందుకే తమిళనాడు, ఒడిషా, పంజాబ్ రాష్ట్రాల పాఠశాలల విద్యాశాఖలు కూడా ఈ పద్ధతిని ప్రవేశపెట్టాయి. దాంతో దేశ వ్యాప్తంగా ఇదో చర్చనీయాంశమైంది. ఇప్పుడు మన తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని ఆచరించేందుకు ముందుకు వచ్చింది.

సాధారణంగా బ్యాక్ బెంచ్‌లో కూర్చునే విద్యార్థులంటే అల్లరి చేసేవారని, చదువుపై అంత శ్రద్ధ పెట్టరనీ, పాఠాలు సరిగా వినరనే భావన సమాజంలో ఉంది. అంతెందుకు ఉపాధ్యాయులు కూడా చదివే పిల్లలనే ముందు వరసలో కూర్చోబెట్టడం మనం చూస్తున్నాం. ఇంకాస్త లోతుగా పరిశీలిస్తే సామాజికంగా వెనుకబడిన పిల్లలే ఎక్కువగా బ్యాక్ బెంచ్‌లో కూర్చుంటారు. ఎందుకంటే వారిలో ఆత్మన్యూనతా భావం ఎక్కువ. ఇక విద్యార్థిగా ఉన్నప్పుడు తరగతి గదిలో అంబేటద్కర్ లాంటి వారు అనుభవించిన అంటరానితనం గురించి మనం చదివాము, ఆవేదన చెందాము. ఇలాంటి వాటికి స్వస్తిపలికేందుకు యూ-సీటింగ్ విధానం కొంతవరకు దోహదపడుతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు!

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువులో వెనకబడుతున్నారనీ, ముందు వరసలో కూర్చోబెట్టండంటూ ఉపాధ్యాయులను అభ్యర్థిస్తుంటారు. ఈ కొత్త సీటింగ్‌తో ఈ సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుంది. ముఖ్యంగా ఉపాధ్యాయులు పిల్లలందరినీ గమనించే అవకాశం ఉంటుంది. ఇప్పటికి వరకు మన దగ్గర ఉన్న ఉపాధ్యాయ కేంద్రీకృతంగా సాగుతున్న తరగతి గది, విద్యార్థి కేంద్రీకృతంగా మారే అవకాశమూ ఉంటుంది. పిల్లలు కూడా ఒకరితో ఒకరు సంభాషించుకునేందుకు, చర్చల్లో పాల్గొనేందుకు సాధ్యమవుతుంది. మరీ ముఖ్యంగా తరగతి గదిలో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే ధోరణి సమసిపోతుంది. అంటే విద్యార్థుల మధ్య ఫస్ట్ బెంచ్ × బ్యాక్ బెంచ్ అనే అసమానత తొలగిపోతుంది.

అయితే యూ సీటింగ్ విధానం మొత్తం విద్యా వ్యవస్థనే మార్చివేయదు. కాకపోతే విద్యార్థుల్లో గతంకంటే అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడటానికి, మనోధైర్యం పెంపొందడానికి మాత్రం ఇది కచ్చితంగా ఉపకరిస్తుంది. దీనికి ఉదాహరణ ఫిన్లాండ్ దేశం. నిజానికి యూ సీటింగ్ విధానం ఇప్పుడు మన దేశానికి కొత్తకానీ ఫిన్లాండ్‌లో ఎప్పుడో ప్రవేశపెట్టారు. ఫలితంగా అక్కడ నాణ్యమైన విద్యావ్యవస్థ సాధ్యపడిందని నిపుణులు చెబుతున్నారు. అక్కడ కొన్ని ఆధునిక పాఠశాలల్లోని తరగతి గదుల్లో డెస్క్‌లు, కుర్చీలకు బదులుగా సోఫాలు, మృదువైన కుర్చీలు, ఆధునిక టేబుళ్లను ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు తమ సీటింగ్ అమరికను అవసరమైన విధంగా మార్చుకునే వీలు కూడా కల్పించారు. విద్యార్థులు గ్రూపుగా కూర్చుని చర్చించుకునే పద్ధతి కూడా ఉంది. ఫిన్లాండ్‌లో ఈ విధానం వల్ల విద్యావ్యవస్థ ఎలా మెరుగుపడిందో తెలియజేస్తూ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, బాలల రచయిత ఆయేషా ఆర్.నటరాజన్ తన 'యారుదైయ వాగుపరై (%ఖుతీబఖుఅఖు ఖుస్త్రబజూఖుతీతీఖుఅ%)' అనే పుస్తకంలో చక్కగా వివరించారు. అయితే బీజేపీ నాయకులు మాత్రం అసలు ఆ విధానమే సరైనది కాదని కొట్టిపారేస్తున్నారు. కొన్ని వివక్షతలు, బేధాలను తొలగించుకోవడాన్ని ఎందుకు వీళ్ల ఆహ్వానించలేకపోతున్నారా అర్థం కాదు.

ఎవరు ఏమనుకున్నా యూ-సీటింగ్ వల్ల మంచి ఫలితాలు వస్తాయనడానికి ఫిన్లాండ్ లాంటి విదేశాలే కాదు మన దేశంలో కేరళ, తమిళనాడు, పంజాబ్, ఒడిసా రాష్ట్రాలు కూడా తాజా ఉదాహరణలు. ఏ విధంగా చూసినా యూ సీటింగ్ అనేది మన విద్యార్థులకు మేలు చేసే కొత్త ప్రయోగం. విద్యార్థి దశలోనే అందరూ సమానం అనే బీజం పడి అది నవ భారతానికి నాంది పలుకుతుంది. దానికి బాటను చూపే యూ సీటింగ్ విధానానికి అనుగుణంగా మనం కూడా తరగతి గదులు మార్పులు చేసుకుని ముందుకెళ్లాలి. ఈ వినూత్న సంస్కరణ అందరూ సాదరంగా ఆహ్వానించాలి. సమాన భారతావని దిశగా అడుగులు వేయాలి.

# హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది

**-ఎక్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పోస్ట్**
**-పలు భాషల్లో స్వాగతం చెబుతూ తెలంగాణ మ్యాప్**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

జాతీయ భాషపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో 'మా రాష్ట్రం అందరినీ ఆహ్వానిస్తోంది' అని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ట్వీట్ చేశారు. మహారాష్ట్రలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది.అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది. 'హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్‌తో పాటు తెలంగాణ రైజింగ్ -2047 లోగో, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోతో పోస్టర్ విడుదల అయింది.పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, స్థిరపడ్డానికి, పర్యాటకానికి హైదరాబాద్‌కు రావొచ్చని ఆ పోస్టర్‌లో పేర్కొన్నారు. అలాగే 'మీరు ఏ భాష మాట్లాడినా, ఏ దుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా.. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది' అని పేర్కొన్నారు.భాష పేరుతో రాజకీయాలు జరుగుతున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ ఉత్తేజకరంగా ఉందని అంకిత్ కుమార్ అవస్థి అనే యూజర్ సీఎం ట్వీట్‌కు స్పందించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి, అంకిత్ పోస్ట్‌కు రీట్వీట్ చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, హైదరాబాద్ ఎల్లప్పుడూ దేశమే కాదు. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం నుంచి వచ్చిన ప్రజలందరినీ స్వాగతించడానికి సిద్ధంగా ఉందని సీఎం పేర్కొన్నారు.

# బోనాల జాతరలో అర్జున్ ఆధ్యాత్మిక సందేశం

**-అమ్మవారిని దర్శించి పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్,సూర్ణగంటి**
**-ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించిన అర్జున్**



బడంగ్‌పేట్, ప్రజా స్వేచ్ఛ

బోనాల పండుగ శోభాయమానంగా సాగిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ లో పండుగ ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. శ్రీ నిలయ కాలనీ, శ్రీ మారుతి నగర్, శ్రీ మాతృ శ్రీ కాలనీ, జనప్రియ కాలనీల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, సూర్ణగంటి అర్జున్ అమ్మవారిని దర్శించి, స్థానికులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాలనీల్లో పండుగ ఉత్సాహం నిండుగా ఉన్న వేళ ప్రజల మధ్య అర్జున్ ప్రత్యక్షమవటం స్థానికుల్లో ఆనందాన్ని కలిగించింది.అదే సందర్భంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని అర్జున్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని చెప్పిన ఎమ్మెల్యే, 28వ డివిజన్ ప్రజల సమస్యలపై అర్జున్ వినిపించిన విన్నపాలను సానుకూలంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కర్ణకోట నరేష్, అమడపురం రాజు, ఇంద్రకంటి శ్రీనివాస్, గిరిబాబు, మేళ పవన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, కిట్టు, తిరుపతయ్య, నాగభూషణ్, నారీమల్ల శ్రీనివాస్, వేణు, సాయి రెడ్డి, రవీందర్, రమేష్ బాబు, డేవిడ్, గిరి, విటల్, రామారావు, రమేష్, ఫరీద్ భాయ్, కొండల్ రెడ్డి, కాటారం రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. బోనాల సందర్భంగా ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధి సంకల్పాన్ని ప్రజల్లో నింపిన ఈ కార్యక్రమం, బీసీ వర్గానికి చెందిన అర్జున్ ప్రజాసేవను ప్రతిబింబించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఊర చెరువు నాశి రకం పనులతో స్థానికులు అవస్థలు

**-వాస్తవానికి పనికి అయిన ఖర్చు సగం లోపేనని వాదనలు..**
**-అల్ట్రా టెక్ వారి నగదు సొమ్ము తోనే పనులను పూర్తి చేసి నాశి రకం నిర్మాణాలను చేపట్టారనే వాదనలు**
**-రాజమార్గం ద్వారా టెండర్ దారునికి రెడ్ కార్పెట్ పరచి దోచి పెడుతుందని సిపిఐ పట్టణ కార్యదరిజూనెబోయిన శ్రీనివాసరావు విమర్శించారు.**



జగ్గయ్యపేట,ప్రజా స్వేచ్ఛ

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ మధ్యలో ఉన్న ఊర చెరువు సుమారు 304 ఎకరాల ఆయకట్టు సాగు అగుతున్నది.చెరువులో నీటి నిల్వ వలన పట్టణ భూగర్భ జలాలు సామర్థ్యం సైతం పెరుగుతుంది.పట్టణ ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ఊర చెరువు చుట్టూ ఉన్న గట్టు ను పటిష్ట పరచటం,గోడ,లైటింగ్,చెట్లు పెంచడం,కల్వర్టు ల నిర్మాణ పనులు చేయుటకు జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు సంబంగి శ్రీనివాసరావు కి టెండర్ ద్వారా కేటాయించడం జరిగినట్లు తెలుస్తోంది.ఈ నిర్మాణంలో అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారం యాజమాన్యం వారు సుమారు ఒక్క కోటి రూపాయలు నగదును పనులకు అందించినట్లు తెలుస్తుంది.డిస్ట్రిక్ మైన్స్ ఫౌండేషన్ ట్రస్టు(DMFT) నుండి రెండు కోట్ల రూపాయలు,ఈ టెండర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ (పిహెచ్) విజయవాడ ద్వారా సుమారు 35 లక్షల రూపాయల,యస్.యఫ్.టి ద్వారా మొత్తంగా సుమారు 5 కోట్ల రూపాయల పనులను టెండర్ దారునికి అప్పగించడం జరిగినట్లు సమాచారం.కానీ వాస్తవాలను పరిశీలిస్తే టెండర్ దారుడు చేసిన ఒప్పంద పనులలో నాశి రకం, అసంపూర్తిగా, అవగాహన లేకుండా పనులను పూర్తి చేసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీనితో ఊర చెరువు ని ఆనుకొని నివసిస్తున్న ప్రజలు చిన్న వానకి సైతం గోడ వెంబడి నీరు నిల్వ ఉండటం,పూర్తి స్థాయిలో చెరువులో నిర్మించని పటిష్ట గట్టుకి అంచుల వల్ల అటు ప్రజలు,ఇటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పూర్తి స్థాయిలో పర్యావరణాని కాపడటం కోసం చెట్లను పెంచలేదని,స్ట్రీట్ లైట్స్ ని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఇంత పెద్ద అభివృద్ధి పనులలో నాణ్యతా లోపం కనబడుతున్న సంబందిత అధికారులు టెండర్ దారునితో కుమ్మక్కైయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.సుమారు 5 కోట్ల పనులలో టెండర్ దారుడు అల్ట్రా టెక్ సిమెంట్ యాజమాన్యం ద్వారా తీసుకున్న సుమారు కోటి రూపాయల నగదుతో మరియు 50 లక్షల రూపాయల ఖర్చుతో నాశి రకం పనులను పూర్తి చేసారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇటువంటి నాశి రకం పనులకు ప్రభుత్వ,ప్రజల సొమ్మును టెండర్ దారుణానికి అప్పనంగా అధికంగా నగదును అధికారులు చెల్లించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నాయి.దీని పై కొందరు వ్యక్తులు హై కోర్టును సైతం ఆశ్రయించారని తెలుస్తుంది.నాశి రకం పనులు పూర్తి చేసిన టెండర్ దారుణానికి పెండింగ్ నగదును చెల్లించాలని జగ్గయ్యపేట మున్సిపల్ అధికారులు అత్యుత్సాహాని ప్రదర్శిస్తున్నట్లు ఉంది.ఇటువంటి నాశి రకం పనులను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వ,ప్రజా ధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని, అవగాహన లేని ఇంజనీరింగ్ అధికారుల వల్ల ఇటువంటి నిర్మాణాల వల్ల పడుతున్న స్థానిక ప్రజల అవస్థలను పరిశీలించాలని,పట్టిష్టం లేని గట్టు నిర్మాణం వల్ల చెరువుకి అలుగు వచ్చి భవిష్యత్తులో గండి పడే పరిస్థితులు ఏర్పడవచ్చునని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై జరిగిన అవినీతి పై విచారణ చేపట్టి దీనికి కారకులైన సంబంధిత వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.దీని పై సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కంచే చేను మేసినట్లుగా ప్రభుత్వం మరియు ప్రజల సొమ్ము అభివృద్ధి పేరుతో జగ్గయ్యపేట మున్సిపాలిటీ పాలక మండలి అధికారులు అప్పనంగా టెండర్ దారునికి రాజమార్గం పేరుతో రెడ్ కార్పేట్ పరచి దోచిపెడుతున్నారని ఆరోపించారు.దీని పై ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించిన సరఫ్ సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు



సనత్ నగర్, ప్రజా స్వేచ్ఛ

ఆషాఢ మాసం పురస్కరించుకొని సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో నల్ల పోచమ్మ ఆలయంలో బోనం సమర్పించిన బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయ మాజీ పాలకమండలి సభ్యులు సరఫ్ సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు సరఫ్ రాధిక సరఫ్ సృజణిక ఘనంగా అమ్మవారికి బోనాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పద్ధతి ప్రకారం ప్రతి సంవత్సరం అమ్మవార్లకు బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని బోనం సమర్పిస్తున్నామని ఆడపడుచులకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు

# మామిడిపల్లి విడిసి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు..



ఆర్మూర్,ప్రజా స్వేచ్ఛ

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో ఆషాడ మాసం ఈ ఆదివారం చివరి ఆదివారం కావడంతో మామిడిపల్లి వీడీసీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ఘనంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వీడిసి సభ్యులు మాట్లాడుతూ..మామిడిపల్లి గ్రామ ప్రజలను ఆయురారోగ్యాల తో పాటు అష్టైశ్వర్యాలను ప్రసాదించి వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆ పెద్దమ్మ తల్లిని ప్రార్థించడం జరిగింది.గ్రామంలో ఉన్న గేదెలు,గొర్లు,మేకలు వాటికి ఏలాంటి వ్యాధులు సోకకుండా ఆ పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం మూగజీవాలపై కూడా ఉండాలని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి వీడీసీ సభ్యులు మల్యాల సాయ రెడ్డి, పోచంపేట్ శీను,వేంపల్లి రాజన్న,శ్యామ్ ముదిరాజ్,పర్శ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాందేడ్,తిరుపతి స్పెషల్ రైలును ఆర్మూర్ స్టేషన్ లో ఆగేలా చూడాలి..

**బిపిసిసిప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ డిమాండ్ చేశారు..**



ఆర్మూర్,ప్రజా స్వేచ్ఛ

ఆర్మూర్ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు కెఆర్. సురేష్ రెడ్డికి,ధర్మపురి అరవింద్ ను,ఎస్పీ ట్రైన్ 07015,07016 ఆగస్టు నెలలో ప్రారంభం కానున్న స్పెషల్ రైలు ప్రతి శనివారం నాందేడ్ నుండి బయలు దేరి నిజామాబాద్,జగిత్యాల్, వరంగల్ మీదుగా తిరుపతి వెళ్తుంది.తిరిగి ఆదివారం అదే మార్గంలో నిజామాబాద్ నాందేడ్ చేరుకుంటుంది.ఈ రైలు నిజామాబాద్ తర్వాత జగిత్యాల్ లో ఆగుతుంది. మీరు రానున్న పార్లమెంట్ సమావేశల్లో కాని, రైల్వే మంత్రిని కలిసి ఆర్మూర్ లో రైలు ఆగేలా చూడలని దీనికి ఇద్దరు ఎంపీ లు చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్మూర్ లో రైలు ఆగడం వలన ఆర్మూర్,బాల్కొండ,నిర్మల్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గల నుండి తిరుపతి వెళ్లే ప్రజలకు సులభంగా సౌకర్యవంతంగా ఉంటుంది.

అలాగే ఈ స్పెషల్ రైలును నెల రోజులు మాత్రమే కాకుండ శాశ్వతంగా నడిచేల చూడాలని ఇద్దరూ ఎంపీలను కోరటం జరిగింది.

# ఘనంగా బోనాల జాతర






మందమర్రి ప్రజా స్వేచ్ఛ

మందమర్రి బురదగూడెంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి ఆలయంలో ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం నిర్వహించరు.ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని పోతరాజుల నృత్యాలతో డప్పు చప్పుల మధ్య కామాఖ్య దేవి ఆలయంలో మహంకాళి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలు కలిగి ఉండేలా చూడాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగిందని భక్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు,పెద్ద ఎత్తున మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధారి మైసమ్మ బోనాల జాతర.







**-బోనమెత్తి మొక్కలు చెల్లించుకున్న మంత్రి.**
**-డప్పుచప్పుళ్ళ వాయిద్యాలతో 250 బోనాలు.**
**-చల్లగా చూడమ్మా... మైసమ్మతల్లిని కోరిన వేలాది భక్తులు.**
**-జాతరలో బారి బందోబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బంది.**

**క్యాతనపల్లి ,ప్రజా స్వేచ్ఛ**
క్యాతనపల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట జాతీయ రహదారి సమీపంలోని శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది.ఆషాఢమాసం చివరి ఆదివారం బొక్కలగుట్ట పాలవాగు ఒడ్డున ఆలయ కమిటి ఏర్పాటు చేసిన సుమారు 250 బోనాలను భక్తులు నెత్తిన ఎత్తుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి భక్తుల సమక్షంలో బోనం ఎత్తుకొని డప్పు చప్పుల వాయిద్యాలు నడుమ,పోతురాజుల విన్యాసాలు, జోగినీల భక్తి పారవశ్యంతో అమ్మవారికి బోనాల నైవేద్యాలను సమర్పించుకున్నారు.అమ్మ వారికి మొక్కలు చెల్లించుకోవడం కోసం వివిధ ప్రాంతాల నుండివేలాదిగా జాతరకు వచ్చిన భక్తులు,ప్రజలు క్యూ పద్ధతిలో అమ్మవారిని దర్శించుకొని మమ్మల్ని చల్లాంగ చూడు మైసమ్మ తల్లిఅంటూ అమ్మవారిని వేడుకొని మొక్కలు చెల్లించుకున్నారు.ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

జాతరలో భక్తులకు,ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్,ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్సై జి. రాజశేఖర్ బారి బందోబస్తును నిర్వహించడంతో ఎలాంటి అసంఘటనలు చోటు చేసుకోలేదు.జాతరకు వచ్చిన భక్తులు భక్తి శ్రద్ధలతో,శాంతి యుతంగా మొక్కలు చెల్లించుకున్న.

## జిల్లా ఉత్తమ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్గా వస్కుల సత్యనారాయణ





**దేవరకొండ/ ,ప్రజా స్వేచ్ఛ**
దేవరకొండ లైన్స్ క్లబ్ విద్య వైద్య ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రథమ శ్రేణిలో నిలవడం జరిగిందని నల్గొండ జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ యానాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండలో జరిగిన అవార్డుల కార్యక్రమమం లో 2024- 25 సంవత్సరానికి గాను మూడు విభాగాలలో అవార్డులను బహుకరించడం జరిగిందని ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ 2024-25 సంవత్సరాల గాను అన్ని రంగాలలో అత్యుత్తమ సేవలు అందించి ఉత్తమ ప్రెసిడెంట్ గా లయన్ వస్కుల సత్యనారాయణ ఉత్తమ సెక్రెటరీగా సముద్రాల ప్రభాకర్ జడ్జీగా వనం బిక్షమయ్య లకు అవార్డులు అందజేయడం సంతోషకరమని ప్రభాకర్ రెడ్డి అన్నారు. వీరితోపాటు లైన్స్ క్లబ్ కు 16 అవార్డులను కైవాసం చేసుకోవడం సంతోషంగా ఉందని ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తన అవార్డులో లైన్స్ క్లబ్ సభ్యుల సహకారం దాతల సహకారం మరువలేదని సత్యనారాయణ అన్నారు. ప్రతి క్లబ్బు సైతం ప్రణాళికతో సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు వెళ్లగలిగితే తప్పకుండా సక్సెస్ అవుతామని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ సెక్రటరీ లకు మారపు మల్లయ్య లైన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు పగిడిమర్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేఘా వైద్య శిబిరానికి విశేష స్పందన.



**కూకట్పల్లి,,ప్రజా స్వేచ్ఛ**
జేఎన్టీయూ విశ్వవిద్యాలయం లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ రెక్టర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఇటువంటి కార్యక్రమాలు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరగటం ఎంతో సంతోషించదగిన పరిణామం అని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆసుపత్రులు యశోద, ప్రతిమ, స్టార్, మమత మరియు ఇతర సంస్థల సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో అనేకమంది జేఎన్టీయూ విద్యార్థిని విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు రమణారెడ్డి చైర్మన్ గా వ్యవహరించగా, లయన్స్ క్లబ్ సంస్థల ప్రతినిధులు మరియు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు సుమారు 800 మంది ఈ శిబిరంలో పాల్గొన్న ట్టు నిర్వాహకులు తెలియ జేశారు.

## రెండవ రోజు వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా



**కూకట్పల్లి,ప్రజా స్వేచ్ఛ**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గుడులు, బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు స్థానికవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనపడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూములను చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొత్తపేటలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ


**పోతురాజు వేషధారణతో ఊరంతా ఆధ్యాత్మిక శోభ**
**బోనాల శోభాయాత్ర గ్రామానికి ప్రధాన ఆకర్షణ**



**కేశంపేట,ప్రజా స్వేచ్ఛ**
శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకొని కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామం ఆదివారం ఉదయం నుంచే బోనాల ఉత్సవం సంబరాల్లో మునిగిపోయింది. గ్రామదేవతకు బోనాలను సమర్పిస్తూ భక్తులు ఆటపాటలతో, సంప్రదాయ వేషధారణతో పండుగను జరుపుకున్నారు.పోటురాజు వేషధారణ, డప్పుల శబ్దం, పల్లె సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు ఇవన్నీ కలిసి ఊరంతా పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. గ్రామంలో ఊరేగింపుగా సాగిన బోనాల శోభాయాత్ర విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తుల ఐక్యత, సంప్రదాయాల పట్ల భక్తి నిబద్ధత ఈ వేడుకల ద్వారా స్పష్టంగా వ్యక్తమయ్యింది.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి చేకూరాలని అందరూ ప్రార్థించారు.బోనాల పండుగ భక్తి, భౌతిక వికాసానికి మధ్య కలయికగా మారుతోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## అంగరంగ వైభవంగా నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కారం**



**షాద్ నగర్,ప్రజా స్వేచ్ఛ**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లింగంపల్లె గ్రామానికి చెందిన ప్రవేట్ లెక్చరర్ నాగిళ్ల వెంకట్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంకట్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ:"విద్యారంగంలో తన సేవలతో యువతకు మార్గనిర్దేశకుడిగా నిలుస్తున్న నాగిళ్ల వెంకట్ స్ఫూర్తిదాయకుడు. సమాజ నిర్మాణంలో ఇలాంటి యువ లెక్చరర్ల పాత్ర ఎంతో కీలకం. ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో మరింత సేవలందించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను," అని పేర్కొన్నారు.

నాగిళ్ల వెంకట్ మాట్లాడుతూ: "ఎమ్మెల్సీ నుంచి ఈ విధంగా గౌరవం లభించడం ఎంతో గర్వంగా ఉంది. ఇది నాకు మరింత బాధ్యతను, సేవా స్ఫూర్తిని కలిగించింది. విద్యార్థులకు పాఠశాల వెలుపలి ప్రపంచాన్నీ పరిచయం చేస్తూ, మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు కొనసాగిస్తాను," అని తెలిపారు.ఈ వేడుకల్లో బీజేపీ నేత మురళీధర్ రెడ్డి, వివిధ రాజకీయ, సామాజిక నాయకులు, విద్యార్థులు, స్నేహితులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి

## కేటి దొడ్డి మండల స్వేరోస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**అధ్యక్షుడిగా నర్సింహులు స్వేరో**



**జోగులాంబ గద్వాల జిల్లా,ప్రజా స్వేచ్ఛ**
ఆదివారం కేటి దొడ్డి మండలంలో స్వేరో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో ముందుకు వెళ్లే ప్రయత్నంలో కేటి దొడ్డి మండల కేంద్రంలో స్వేరోస్ నూతన మండల కమిటీని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్ అదేశాలు మేరకు కేటి దొడ్డి మండల కమిటీని జోగులాంబ గద్వాల్ జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రటరీ గాజుల కృష్ణ ప్రకటించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో కృష్ణ గారు మాట్లాడుతూ.... జోగులాంబ గద్వాల జిల్లాలోని స్వేరోస్ ను ముందుకు తీసుకెళ్లే నిర్మాణంలో మనమందరం కూడా అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరవమని నాలుగు స్తంభాలపైన నడవాల్సిన సందర్భం ఎంతైనా ఉందదని మనమందరము కూడా స్వేరోస్ను ముందుకు తీసుకెళ్లే విధంగా మనమందరం కలిసి పనిచేయాలని కచ్చితంగా కేటి దొడ్డి మండలంలో అన్ని గ్రామాలలో కూడా కమిటీ విలువ ఏర్పాటు చేసి స్వేరోస్ ను ముందుకు తీసుకెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలుగన్నటువంటి ఆశయాలను నెరవేర్చుటకై స్వేరోను మనమందరం కూడా ఆకాశమే హద్దుగా పెట్టుకుని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన విధానాన్ని మనమందరం కూడా అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని నాయకులుగా ఎదిగే కార్యక్రమాన్ని ముందుకు చేపడుతూ మనమందరం కూడా భవిష్యత్తులో గొప్ప నాయకులు ఎదగాలన్నది స్వేరోస్ యొక్క ముఖ్య అజెండా అని అన్నారు. మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు.కేటి మండల నూతన కమిటీ అధ్యక్షుడు నరసింహులు స్వేరో, ఉపాధ్యక్షుడు బి.కిష్టప్ప స్వేరో,ప్రధాన కార్యదర్శి వీరన్న కార్యదర్శి శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పాలిటెక్నిక్ కాలేజీలో అడ్మిషన్ పొందిన బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజులు చెల్లించాలి......లింగంగౌడ్**



**మిర్యాలగూడ,ప్రజా స్వేచ్ఛ**
బీసీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాలిటెక్నిక్ కాలేజీలో చదివే విద్యార్థుల ఫీజులు భారీగా పెంచారని గతంలో రూ.14,900 ఉన్న ఫీజును ఈసారి ఏకంగా రూ.39,000 వేలకు పెంచారని,బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించలేమని పెరిగిన ఫీజులను బీసీ విద్యార్థులే భరించాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం అంటే ఫీజు రీయంబర్స్మెంట్ కు తూట్లు పొడవడమేనని అన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తున్న ప్రభుత్వం బీసీ విద్యార్థుల విషయానికొచ్చేసరికి సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీల పక్షాన నిలబడి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని లింగంగౌడ్ కోరారు

# బిజినెస్

## లక్ష మార్క్ దాటి బంగారం పరుగులు.. వెండి ధర తెలిస్తే షాకే..



బంగారం ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల ఆల్‌టైమ్ హైకి చేరిన పసిడి ధర.. తగ్గినట్లే తగ్గి మళ్లీ లక్ష మార్క్ దాటాయి.. అటు వెండి కూడా ఎన్నడూ లేని విధంగా పరుగులు పెడుతోంది.. గోల్డ్, సిల్వర్ నాన్‌స్టాప్‌గా ధరలు పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. జులై 20 2025 ఆదివారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,00,040, ఉండగా.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,700 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

**ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,040 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,700 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,26,000 గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,040, 22 క్యారెట్ల ధర రూ.91,700 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,26,000 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,190, 22 క్యారెట్ల ధర రూ.91,850 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,16,000 లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,040, 22 క్యారెట్ల ధర రూ.91,850 ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,040 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,700 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,040, 22 క్యారెట్ల ధర రూ.91,170 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 లుగా ఉంది.

## డిజిటల్‌లో చెల్లింపుల్లో దూసుకుపోతున్న భారత్.

### నెలలోనే 18.39 బిలియన్స్ లావాదేవీలు..!




డిజిటల్ చెల్లింపుల్లో భారత్ దూసుకుపోతున్నది. యూపీఐ పేమెంట్స్‌లో భారత్ ప్రపంచ అగ్రగామిగా నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. భారత్‌లో ప్రతినెలా రూ.1800 కోట్లకుపైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని పేర్కొంది. 'ది రైజ్ ఆఫ్ రిటైల్ డిజిటల్ పేమెంట్స్: ది ఇంపార్టెన్స్ ఆఫ్ ఇంటర్‌ఆపరబిలిటీ' పేరుతో ఐఎంఎఫ్ ఈ నివేదికను విడుదల చేసింది. యూపీఐ ద్వారా ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్ల సొత్తు ట్రాన్సాక్షన్స్ జరిగాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదైనట్లుగా నివేదిక పేర్కొంది. గతేడాది ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు జరగ్గా.. 32శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐతో కలిసి పని చేస్తున్నాయి. అయితే, మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85శాతం యూపీఐ ద్వారా భారత్‌లో జరుగుతున్నాయి. రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. ఈ యూపీఐ సేవలు భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ దేశాల్లోనూ కొనసాగుతున్నాయి. అయితే, బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ యోచిస్తున్నది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీలతో యూపీఐ చెల్లింపులు ప్రజల్లో భారీగా పెరిగింది. 2016లో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన యూపీఐ సర్వీసులకు మంచి స్పందన లభిస్తున్నది. అప్పటి నుంచి ఏటా యూపీఐ లావాదేవీలు పెరుగుతూ వచ్చాయి. యూపీఐ ద్వారా ఎన్ని బ్యాంక్ అకౌంట్స్ ఉన్నా ఆయా అకౌంట్లను ఒకే మొబైల్ యాప్‌లో లింక్ చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎవరు ఎవరికైనా డబ్బులు పంపడం, దుకాణంలో బిల్లులు చెల్లించేందుకు సైతం అవకాశం ఉన్నది.

## బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే గరిష్ఠ ధర రూ.49 లక్షలు


**న్యూఢిల్లీ,**

దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి బీఎండబ్ల్యూ తీసుకొచ్చింది. చెన్నై ప్లాంట్లో తయారైన బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని సూచించింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు ధర రూ.46.90 లక్షల నుంచి రూ.48.90 లక్షల లోపు లభించనున్నది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ కారుపై మూడేండ్లు లేదా 40 వేల కిలోమీటర్ల వరకు మెయింటెనెన్స్ వర్క్ ప్యాకేజీని అందిస్తున్నది.




# స్పోర్ట్స్

## పాక్‌తో మ్యాచ్ ఆడనని ఆ రోజే చెప్పా దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు..



వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ భారత్–పాకిస్తాన్ మధ్య ఆదివారం జరిగాల్సిన మ్యాచ్ రద్దయ్యింది. ఈ మ్యాచ్‌లో ఆడేందుకు టీమిండియా మాజీ ప్లేయర్స్ ఆసక్తి చూపకపోవడం, టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో టోర్నీ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాక్‌తో మ్యాచ్ ఆడేది లేదని, తాను మే 11నే నిర్ణయం తీసుకున్నానని శిఖర్ ధావన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని టీమిండియాకు ఈ టోర్నీలో ఇదే తొలి మ్యాచ్. అయితే, తాను పాక్‌తో మ్యాచ్ ఆడబోనని.. విషయాన్ని టోర్నీ నిర్వాహకులకు చెప్పిటన్లు శిఖర్ ధావన్ స్పష్టం చేశారు. మే 11న లీగ్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినట్లు మెయిల్ స్క్రీన్‌షాట్స్‌ను సైతం ధావన్ షేర్ చేశాడు. తాను ఈ లీగ్‌లో పాక్‌తో మ్యాచ్‌లో ఆడకూడదని మే 11న నిర్ణయం తీసుకున్నానని.. ఇంకా అదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాడు. తనకు తన దేశమే ముఖ్యమని.. దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు.. జై హింద్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అయితే, అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టార్ ఆటగాళ్లు అందరూ ఈ టోర్నీలో ఆడుతున్నారు. ఇంగ్లండ్ వేదికగా ఈ టోర్నీ జరుగుతున్నది. అయితే, పాక్‌తో ఎలాంటి మ్యాచులను ఆడకూడదని బీసీసీఐ ఇప్పటికే అల్టిమేటం జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీసీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. తాజాగా వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో తొలి మ్యాచ్ ఇరుజట్ల మధ్య ఆదివారం జరుగాల్సి ఉంది. అయితే, మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే టోర్నీ నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మనోభావాలు దెబ్బతీసినందుకు క్షమాపణలు చెప్పారు. అయితే, మ్యాచ్‌లో ఇరు జట్లుకు చెరో పాయింట్ ఇచ్చారా? లేదా? అనే విషయంపై టోర్నీ నిర్వాహకులు క్లారిటీ ఇవ్వలేదు.

## శుభ్‌మన్ గిల్‌కు ఇప్పుడు అసలైన 'టెస్ట్' మొదలైంది..!

### మాజీ కోచ్ చాపెల్ వ్యాఖ్యలు..!



ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచుల్లో శుభ్‌మాన్ గిల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని, యువ కెప్టెన్ తన సామర్థ్యాన్ని చూపించాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్, టీమిండియా మాజీ హెడ్‌కోచ్ గ్రెగ్ చాపెల్ పేర్కొన్నారు. అయితే, మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్ 1–2 తేడాతో వెనుకపడింది. ఇప్పుడు కెప్టెన్ గిల్‌కు అసలైన పరీక్ష మొదలైందని చాపెల్ అభిప్రాయం వ్యక్తం చేసింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దాంతో సిరీస్‌లో 1–2 తేడాతో వెనుకపడింది. ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లో జరిగే నాలుగో టెస్టు జరుగనున్నది. ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు రాసిన కాలమ్‌లో చాపెల్.. 'భారత జట్టు ఇప్పుడు ఇగ్లండ్‌తో చివరి రెండు టెస్టులకు సిద్ధమవుతున్నది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు అందరి దృష్టి 25 ఏళ్ల కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఉంది. ప్రతిభావంతుడైన యువ ఆటగాడిగా బ్యాటింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. నాయకత్వ సామర్థ్యాన్ని సైతం చూపించాడు. కానీ, అతనికి నిజమైన పరీక్ష ఇప్పుడు మొదలవుతుంది. టెస్ట్ కెప్టెన్‌గా అతని దిశను నిర్ణయించే అవకాశం ఇదే'నని రాసుకొచ్చారు. గిల్ తన ప్రదర్శనతో జట్టుకు బెంచ్‌మార్క్‌ను సెట్ చేయాలని చాపెల్ ఆకాంక్షంచారు. 'గిల్ భారతదేశం ఎలాంటి జట్టుగా ఉండాలని కోరుకుంటున్నాడో చూపించాలి. కెప్టెన్ తన మాటల ద్వారానే కాకుండా తన ప్రదర్శన, స్పష్టమైన బెంచ్‌మార్క్‌తో జట్టులో స్వరాన్ని నిర్దేశిస్తాడు. దీని అర్థం జట్టును మైదానంలో క్రమశిక్షణతో ఉంచడం. భారతదేశం మళ్లీ పేలవమైన ఫీల్డింగ్ ఉన్న జట్టుగా చూడలేం. ఉత్తమ జట్లు మైదానంలో అద్భుతంగా ఉంటాయి. వారు సులభంగా పరుగులు ఇవ్వరు. వారు వచ్చిన అవకాశాలను వదులుకోరు' అని పేర్కొన్నారు. మ్యాచ్‌ను గెలిపించగలరని భావించే జట్టును ఎంపిక చేసుకునే విషయంలో దృఢంగా ఉండాలని చాపెల్ సూచించారు. సెలెక్టర్లు, గిల్ వారు ఎంపిక చేసే ఆటగాళ్లపై విశ్వాసం ఉంచాలని.. వారు అప్పుడే బాగా రాణించగలుగుతారన్నారు.

## ఇదెక్కడి రూల్..

### ఫీల్డింగ్‌కు అడ్డుపడినా ఔట్ ఇవ్వరా..?



ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించినా.. ఫీల్డింగ్‌కు అంతరాయం కలిగించినా క్రికెటర్లకు భారీగా ఫైన్ వేస్తారు. అలానే స్లో ఓవర్ రేటు నమోదైతే సదరు కెప్టెన్ మ్యాచ్ ఫీజులో కోత పడుతుంది. కానీ, కొన్నిసార్లు ఐసీసీ అంపైరింగ్ ప్యానెల్‌లోని అంపైర్ల పొరపాట్లు మ్యాచ్ ఫలితాన్నే నిర్ణయిస్తాయి. ఒక జట్టుకు లాభం చేకూరిస్తే.. మరొక జట్టుకు నష్టం కలిగిస్తాయి. లార్డ్స్ వేదికగా భారత్, ఇంగ్లండ్ మహిళా జట్ల మధ్య జరిగిన రెండో వన్డేలో టమ్మీ బ్యూమంట్ అలానే బతికిపోయింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ ఫీల్డింగ్‌కు అంతరాయం కలిగించింది. అయినా సరే అంపైర్ అమెను నాటౌట్‌గానే ప్రకటించారు. దాంతో, హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం ఇదెక్కడి రూల్? అని తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. లార్డ్స్ మైదానంలో శనివారం జరిగిన రెండో వన్డేలో టమ్మీ బ్యూమంట్ దీప్తి శర్మ బౌలింగద్‌లో సింగిల్ కోసం ప్రయత్నించింది. మిడ్ వికెట్‌లో కాచుకొని ఉన్న జెమీమా రోడ్రిగ్స్ బంతిని అడ్డుకొని వేగంగా వికెట్ కీపర్ రీచా ఘోష్ వైపు విసిరింది. అయితే.. ఆమెను గమనించిన టమ్మీ వెనక్కి వచ్చే క్రమంలో క్రీజు మధ్యలోంచి పరుగెత్తింది. బంతి ఆమె కాలికి తగిలింది. అందుకే భారత జట్టు మొత్తం ఫీల్డింగ్‌కు అంతరాయం కలిగించిందని, అమెను ఔట్‌గా ప్రకటించాలని అప్పీల్ చేసింది. కానీ ఫీల్డ్ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. థర్డ్ అంపైర్ కూడా నాటౌట్ అని చెప్పడంతో హర్మన్‌ప్రీత్ బృందం నిరాశకు గురైంది. ఎంసీసీ నియమావళిలోని 37.1 చట్టం ప్రకారం బ్యాటర్లు ఉద్దేశపూర్వకంగా ఫీల్డింగ్‌కు అంతరాయం కలిగిస్తే వాళ్లను ఔట్ ఇవ్వాలి.



# పవన్ సినిమాలో రాశీ ఖన్నా?

టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు సమాచారం. అయితే ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




# నవ్వులు పంచుతున్న మోహన్ లాల్ 'హృదయపూర్వం' టీజర్


మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటిస్తున్న తాజా చిత్రం హృదయపూర్వం . ఈ మూవీ నుంచి తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ ఏడాది ఇప్పటికే 'ఎల్2: ఎంపురాన్' మరియు 'తుడరుమ్' వంటి యాక్షన్, థ్రిల్లర్ చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న లల్లెట్టన్ హృదయపూర్వం అంటూ క్రేజీ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. ఈ సినిమాకు సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తుండగా మోహన్ లాల్ సరసన మాళవిక మోహనన్ నటించారు. 'ప్రేమలు' ఫేమ్ సంగీత్ ప్రతాప్ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోని పెరుంబావూర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందించారు. అయితే ఈ తాజాగా ఈ టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం.ఈ టీజర్ ఒక ఫన్నీ మూమెంట్‌తో స్టార్ట్ అవుతుంది. ఒక యువకుడు మోహన్ లాల్ పాత్రతో మాట్లాడుతూ, తాను మలయాళ చిత్రాలకు పెద్ద అభిమాని అని, ముఖ్యంగా ఫహద్ ఫాసిల్ (ఫాఫా) అంటే తనకు చాలా ఇష్టమని చెబుతాడు. దానికి మోహన్ లాల్, "ఆయన మాత్రమే కాదు, ఇంకా చాలా మంది సీనియర్ నటులు ఉన్నారు" అని అనగా, ఆ యువకుడు "కాదు కాదు, ఫాఫానే బెస్ట్!" అని చెప్పడం నవ్వులు పూయిస్తుంది. ఇది ప్రస్తుత సినీ ట్రెండ్‌ను, తారల మధ్య ఉండే స్నేహపూర్వక పోటీని చమత్కారంగా ప్రతిబింబిస్తుంది. మోహన్ లాల్ తన సహజమైన హాస్యంతో, అలరించే నటనతో టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ చిత్రం ఓనం పండుగ సందర్భంగా ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.


# రెమ్యునరేషన్ పెంచేసిన జాన్వీ..

## రామ్ చరణ్ 'పెద్ది' కోసం ఎన్ని కోట్లు తీసుకుంటోందో తెలుసా?

హీరోయిన్ జాన్వీ కపూర్ ఇప్పుడు కేవలం బాలీవుడ్ హీరోయిన్ మాత్రమే కాదు. దక్షిణ భారతదేశంలో కూడా ఆమెకు మంచి డిమాండ్ ఉంది. 'దేవర' సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది జాన్వీ కపూర్ . ఆ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ సరసన ఎంతో అందంగా నటించింది. ప్రస్తుతం ఆమె హిందీలోనే కాకుండా దక్షిణాది స్టార్ హీరోల చిత్రాలలో కూడా హీరోయిన్‌గా రాణిస్తోంది . ఇందు కోసం కోట్ల రూపాయల రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తోందని తెలుస్తోంది. 'దేవర' సినిమా కోసం జాన్వీ కపూర్ 5 కోట్ల పారితోషికం తీసుకుందని సమాచారం. ఇప్పుడు పెద్ది సినిమా కోసం మరో కోటి రూపాయలు పెంచిందని సమాచారం. రామ్ చరణ్ సినిమా కోసం జాన్వీ కపూర్ ఏకంగా ఆరు కోట్లు తీసుకుంటోందని ప్రచారం జరుగుతోంది. పేరుకు తగ్గట్టుగానే 'పెద్ది' సినిమా భారీ బడ్జెట్ తో రూపొందుతోంది. ఈ సినిమాలో రామ్ చరణ్ కి జోడీగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే కొన్ని నివేదికల ప్రకారం, ఈ సినిమాకు జాన్వీ కపూర్ 6 కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటోందని సమాచారం.జాన్వీ కపూర్ పాపులారిటీ రోజురోజుకూ పెరుగుతోంది. ఆమెకు పాన్–ఇండియా స్థాయిలో మంచి గుర్తిపు ఉంది. జాన్వీని దక్షిణాది సినిమాలో తీసుకుంటే నార్త్ ఆడియెన్స్ ను సైతం ఆకట్టుకోవచ్చని దక్షిణాది నిర్మాతలు భావిస్తున్నారు. అందుకే దర్శక నిర్మాతలు జాన్వీ ఎంత అడిగినా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనూ జాన్వీ కపూర్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 2.6 కోట్లకు పైగా మంది అనుసరిస్తున్నారు.







# బర్త్‌డే రోజు భర్తని ముద్దులతో ముంచెత్తిన ప్రియాంక చోప్రా.

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ తన 43వ పుట్టినరోజును బీచ్ గెట్‌అవేలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తన భర్త నిక్ జోనాస్, ముద్దుల కూతురు మాల్తీ మేరీతో కలిసి ఆమె ఈ ప్రత్యేకమైన రోజును ఆనందంగా గడిపారు. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని అందమైన క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకోగా.. బర్త్‌డే రోజు నిక్‌ని ముద్దులతో ముంచెత్తింది ప్రియాంక. మరోవైపు నిక్ జోనాస్, మాల్తీ మేరీతో కలిసి బీచ్‌లో సరదాగా గడుపుతున్న ఫోటోలు మరియు వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.సినిమాల విషయానికి వస్తే.. ప్రియాంక చోప్రా ప్రస్తుతం పలు అంతర్జాతీయ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. మహేష్ బాబుతో కలిసి రాజమౌళి దర్శకత్వంలో రాబోయే 'SSMB29' చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. పనిలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, తన కుటుంబానికి సమయం కేటాయించడంలో ప్రియాంక ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492